తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
31 మార్చి 2025
సంపుటి : 348
సంచిక : 2
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## భారత్ పై అమెరికా టారిఫ్ మోత

- భారత్‌పై 25 శాతం విధిస్తున్నట్లు వెల్లడి

**వాషింగ్టన్ తరంగాలు**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పట్టు నెగ్గించుకున్నాడు. భారత్‌పై సుంకాల చర్యలకు ఉపక్రమించారు. మన దేశ వస్తువులపై 25శాతం సుంకాలు విధిస్తున్నట్లు- ప్రకటించారు. ఆగస్టు 1 నుంచి ఇవి అమల్లోకి రానున్నట్లు- చెప్పారు. అమెరికా వస్తువులపై భారత్ ఎక్కువ సుంకాలు విధిస్తోందన్నారు. భారత్ మిత్రదేశమే అయినా.. సుంకాలు ఎక్కువగా -మిగతా 2 లో



## పాక్ ఉగ్రవాదాన్ని వదిలే వరకు సింధూ జలాల రద్దు అమలు చేస్తాం

- నిర్ణయంలో ఎలాంటి వెనకడుగు లేదు
- నీరు, రక్తం కలిసి ప్రవహించవు
- రాజ్యసభలో కేంద్రమంత్రి జైశంకర్ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ,**

పాకిస్తాన్‌కు సింధూజలాల నిలిపివేస్తూ తీసుకున్న నిర్ణయంలో ఎలాంటి వెనకడుగు లేదని కేంద్రం స్పష్టం చేసింది. పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాక్‌పై భారత్ విధించిన ఆంక్షల్లో భాగంగా నిలిపివేసిన సింధూ నదీ జలాల ఒప్పందంపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ రాజ్యసభలో బుధవారంనాడు స్పష్టత ఇచ్చారు. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని శాశ్వతంగా విడిచిపెట్టేంతవరకూ నదీ జాలల ఒప్పందం నిలుపుదలలోనే ఉంటుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పినట్టుగా నీరు, -మిగతా 2 లో


## రాష్ట్రంలో మరో కొత్త డిస్కమ్ ఏర్పాటు


**అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు చేయాలి**

- కొత్త డిస్కమ్ పరిధిలోకి ఉచిత విద్యుత్ పథకాలు
- రాష్ట్రమంతా ఒకే యూనిట్ గా కొత్త డిస్కమ్ పరిధి ఉండాలి
- రుణాలపై వడ్డీ భారం తగ్గించేందుకు వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలి
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశాలు

**హైదరాబాద్, తరంగాలు**

రాష్ట్రంలో విద్యుత్ విభాగం ప్రక్షాళన చేసేందుకు అవసరమైన సంస్కరణలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో కొత్తగా మరో డిస్కమ్ ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా ఏర్పాటు- చేసే డిస్కమ్‌కు వ్యవసాయ ఉచిత విద్యుత్, 200 యూనిట్ల -మిగతా 2 లో





## నిసార్ శాటిలైట్ ప్రయోగం విజయవంతం

- భూ ఉపరితలం పరిశీలనలో ఇక విప్లవాత్మక మార్పులు..!

**న్యూఢిల్లీ,**

నిసార్ ఉపగ్రహ ప్రయోగం విజయవంతమైంది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ , అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ సంయుక్తంగా అభివృద్ధి చేసిన భూపరిశీలనా ఉపగ్రహం 'నిసార్ ' సక్సెస్‌ఫుల్‌గా అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. మొత్తం 2,392 కిలోల బరువున్న ఈ ఉపగ్రహాన్ని భారత్‌కు చెందిన GSLV-F 16 రాకెట్ నిప్పులు చిమ్ముతూ నింగిలోకి మోసుకెళ్లింది. జీఎస్ఎల్వీ రాకెట్ నిసార్ ఉపగ్రహాన్ని 740 కిలోమీటర్ల ఎత్తులోని సూర్య అనువర్తిత కక్ష్యలోకి చేర్చింది.బుధవారం సాయంత్రం సరిగ్గా 5:40 గంటలకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించారు. ఈ ప్రయోగం కోసం ఇస్రో, నాసా కలిసి మొత్తం 1.5 బిలియన్ డాలర్లను -మిగతా 2 లో



## స్థానిక విజయం లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహం

- బీసీ రిజర్వేషన్ల బిల్లు గట్టెక్కితేనే నెరవేరనున్న లక్ష్యం
- పార్టీలో ఉత్సాహం నింపేందుకు నేటినుంచి మీనాక్షి పాదయాత్ర

**రంగారెడ్డి**

బిసి రిజర్వేషన్లు ప్రకటించినా..రాష్ట్రపతి ఇంకా ఆమోదించలేదు. దీనిపై కేంద్రాన్ని నిందిస్తూ కాంగ్రెస్ ఉద్యమకార్యాచరణకు సిద్దం అవుతోంది. ఢిల్లీలో ఆందోళన చేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది. 42శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తోంది. బిజెపి మాత్రం ఇది ఆమోదయోగ్యం కాదనిచెబుతోంది. అందులో ముస్లిం రిజర్వేషన్లు తొలగించాలని చెబుతోంది. -మిగతా 2 లో

## ఐదు రోజుల్లో రైతులకు 500 రూపాయల బోనస్

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

**ఖమ్మం, తరంగాలు**

రాబోయే ఐదు రోజుల్లోనే రైతులకు ధాన్యం కొనుగోలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమంలో పాల్గొన్న రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 16 లక్షల మంది లబ్ధిదారులని పొందుపరిచామని వెల్లడించారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయిందని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన 18 -మిగతా 2 లో






## మూడేళ్ల తర్వాత నల్లగొండ కాంగ్రెస్ నాయకులను నేనే సర్కస్ ఆట ఆడిస్తా

- ఎంత ఎగిరినా మూడేళ్లే కదా.. ఆ తర్వాత మీకు మేము చూపిస్తాం బిడ్డా సర్కస్ ఆట
- వీళ్లందరినీ సర్కస్ ఆడించే బాధ్యత తీసుకుంటా
- కాంగ్రెస్ నాయకుల ఉడతా ఊపులకు మేము భయపడం
- సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఘాటుగా విమర్శ

**హైదరాబాద్-తరంగాలు**

మూడేళ్ల తర్వాత నల్లగొండ కాంగ్రెస్ నాయకులను నేనే సర్కస్ ఆట ఆడిస్తానని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. ఎంత ఎగిరినా మూడేళ్లే కదా.. ఆ తర్వాత మీకు మేము చూపిస్తాం బిడ్డా సర్కస్ ఆట అని ఘాటుగా వ్యాఖ్యానించారు జగదీశ్ రెడ్డి.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై తుంగతుర్తి నియోజకవర్గంలోని పాటిమట్ల గ్రామంలోని లక్ష్మీనరసింహ స్వామి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మోత్కూరు, అడ్డగూడూరు మండలాల బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో మోత్కూరు -మిగతా 2 లో



## ఘనంగా పంద్రాగస్ట్ వేడుకల నిర్వహణ

- గోల్కొండ కోటలో పకడ్బందీగా ఏర్పాట్లు
- అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు

**హైదరాబాద్,**

పంద్రాగస్ట్ వేడుకలను పురస్కరించుకుని ఆగస్టు 15న గోల్కొండ కోటలో జరిగే స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సీనియర్ అధికారులతో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అమరవీరుల స్మారక చిహ్నం వద్ద నివాళులు అర్పించనున్నారని, అనంతరం చారిత్రాత్మక గోల్కొండ కోటలో జరిగే స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారని, అందుకు కావాల్సిన ఏర్పాట్లపై అన్ని విభాగాలు సమన్వయంతో పని చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం -మిగతా 2 లో

## రష్యా సముద్రంలో భారీ భూకంపం

**రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 8.8గా నమోదు**

- రష్యా తీరంతో పాటు, జపాన్‌పైనా ప్రభావం
- అత్యవసర హెచ్చరికలు జారీ
- సైరన్ల మోతతో వీధుల్లోకి వచ్చిన జనం

**సునామీ హెచ్చరికల జారీ**

**మాస్కో ,తరంగాలు**

రష్యాలో భారీ భూకంపం బుధవారం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 8.8గా నమోదైనది. రష్యా తీరంలోని కమ్చట్కా ద్వీపకల్పంతో పాటు- జపాన్‌కు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. 3 మీటర్ల ఎత్తులో అలలు వచ్చే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. అమెరికాలో 2011లో సంభవించిన తర్వాత ప్రపంచంలోనే అతిపెద్ద భూకంపం అని అధికారులు పేర్కొన్నారు. సముద్ర తీర ప్రాంతాల ప్రజలు అలర్ట్‌గా -మిగతా 2 లో



# ఐదు రోజుల్లో రైతులకు 500 రూపాయల బోనస్

(మొదటి తరువాయి)



నెలల కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల ఆరువేల పైచిలుకు రేషన్ కార్డులు పంపిణీ చేశామని చెప్పారు. సున్నా వడ్డీతో 65 లక్షల మంది మహిళలకు రూ. 25 వేల కోట్ల రుణాలు ఇచ్చామని చెప్పారు. గతంలో డ్వాక్రా గ్రూప్ సభ్యురాలుగా 18 సంవత్సరాలు ఉన్న మహిళలకు మాత్రమే అవకాశం ఇచ్చేవారని.. 60 సంవత్సరాలు నిండిన వృద్ధులకు అవకాశం ఇవ్వలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం 18 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాలకే తగ్గిస్తూ 60 సంవత్సరాల వయసుని 65వ సంవత్సరాలకు పెంచుతూ జీవో ఇచ్చిందని తెలిపారు. కోటి మంది మహిళలని కోటీ-శ్వరులు చేయటమే మన ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఉచిత బస్సు ప్రయాణానికి ఐదువేల కోట్లు అదనంగా ఖర్చు చేస్తూ భారంగా భావించటం లేదని.. ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత తనదన్నారు. పేదల ఇంటి పెద్ద కొడుకులా తాను ప్రజలతో ఉంటానని హామీ ఇచ్చారు.

# ఘనంగా పంద్రాగస్ట్ వేడుకల నిర్వహణ

(మొదటి తరువాయి)

కలగకుండా రూట్ మ్యాప్‌ను సిద్ధం చేయాలని, ఈ కార్యక్రమానికి ప్రముఖులు హాజరవుతున్న సందర్భంగా తగిన భద్రత ఏర్పాట్లు-, ట్రాఫిక్ నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పండుగ స్ఫూర్తిని ప్రతిబింబించేలా తెలంగాణ శాసనసభ, హైకోర్టు, రాజ్ భవన్, సచివాలయం, తెలంగాణ తల్లి విగ్రహాలు వంటి ప్రముఖ ప్రభుత్వ భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని రోడ్లు, భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. గోల్కొండ కోటలో జరిగే అధికారిక వేడుకల్లో భాగంగా రాష్ట్ర వారసత్వం, దేశభక్తిని ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని సాంస్కృతిక శాఖను ఆదేశించారు. అత్యవసర పరిస్థితులను దృష్టి పెట్టు-కొని అందుకు అవసరమైన అగ్నిమాపక భద్రతా సిబ్బంది, అగ్నిమాపక పరికరాలను అందుబాటు-లో ఉండేలా చర్యలు తీసుకోవాలని అగ్నిమాపకశాఖ అధికారులను ఆదేశించారు.దినోత్సవ వేడుకలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల గౌరవం మరియు వైభవాన్ని కాపాడటానికి ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డీజీపీ జితేందర్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సమాచారశాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక విజయం లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహం

(మొదటి తరువాయి)

మొత్తంగా ఎవరి రాజకీయం వారిది. ఎవరి ఆలోచన వారిది. ఈ క్రమంలో ఆర్డినెన్స్ పాస్ కాకుంటే.. మావ్యూహం మాకుందని సిఎం రేవంత్ పదేపదే చెబుతున్నారు. అదేంటన్నది ఇప్పుడే తెలియదు. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం స్థానాల్లో విజయం సాధించాల్సిందేనని పట్టుదలతో కాంగ్రెస్ పనిచేస్తోంది. ఇప్పటికే క్షేత్రస్థాయిలో కార్యకర్తలకు సందేశాలు వెళ్లాయి. మరోవైపు ఏఐసిసి నాయకురాలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ జూలై31 గురువారం నుంచి పాదయాత్రకు సిద్ధం అవుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టు-కుని ఈ నెల 31 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకూ తొలి విడత పాదయాత్ర, పల్లె నిద్ర, శ్రమదానం చేయడానికి త్రిముఖ వ్యూహాన్ని ఆమె ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి



నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే క్వార్టర్‌లో సమావేశమయ్యారు. పది ఉమ్మడి జిల్లాల పార్టీ ఇన్‌ఛార్జిలు, పార్లమెంటు వారీగా నియమితులైన ఇన్‌ఛార్జిలుగా నియమితులైన ఉపాధ్యక్షులు, పిసిసి ప్రధాన కార్యదర్శులు, జిల్లా పార్టీ అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు. పాదయాత్రలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూడాలని, జన సమీకరణ, భారీ ఏర్పాట్లు-, పెద్ద ఎత్తున కార్యకర్తల సమావేశం ఏర్పాటు- చేయడం గురించి మీనాక్షి సూచన చేశారు. ఈ నెల 31న రంగారెడ్డి జిల్లా పరిగిలో సాయంత్రం 5 గంటలకు పాదయాత్రకు ఆమె శ్రీకారం చుట్టనున్నారు. మీనాక్షి నటరాజన్‌తో పాటు- పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా పార్టీ నాయకులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు పాదయాత్రలో పాల్గొంటారు. దీనిని విజయవంతం చేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే పార్టీ నాయకులను, కార్యకర్తలు ఆమె పరుగులు పెట్టిస్తున్నారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్‌లోగా స్థానిక ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంది. అయితే మీనాక్షి పాదయాత్ర కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం ఉపయోగ పడుతుందో చూడాలి.

# రష్యాలో సముద్రంలో భారీ భూకంపం

(మొదటి తరువాయి)

ఉండాలని రష్యా ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. భూకంపనాలకు ప్రజలు భయాందోళనతో వీధుల్లోకి పరుగులు తీశారు. ఇళ్లలోని క్యాబినెట్‌లు కూలిపోవడం, అద్దాలు విరిగిపోవడం, రోడ్లపై నిలిపిన కార్లు ఊగడం వంటి సిసి టివి ఫుటేజీలు విడుదల అయ్యాయి. ఈ నెలలో రష్యాలో అనేక భూకంపాలు సంభవించాయి. జూలై 20న రష్యాలో ఒక గంటలోపు ఐదు భూకంపాలు సంభవించాయి. భూకంప తీవ్రతకు పసిఫిక్ మహాసముద్ర తీరంలో అలలు ఎగిసిపడుతున్నాయి. తూర్పు జపాన్ లో రైల్వే సర్వీసులు నిలిపివేశారు. అమెరికా, ఫిలిపీన్స్, ఈక్విడార్ లకు సునామి హెచ్చరికలు జారీ చేశారు. కాలిఫోర్నియా నుంచి వాషింగ్టన్ వర్క్ సముద్ర తీర ప్రాంతాల్లో అలర్ట్ జారీ చేశారు. యుఎస్ జియోలాజికల్ సర్వే భూకంప వార్తలను దృవీకరించింది. భూకంపం వలన ఆయా దేశాల ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్, ఇంటర్నెట్ సౌకర్యానికి తీవ్ర అంతరాయం కలిగింది. రష్యా తీరంలో భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 8.8గా నమోదైంది. జపాన్ వాతావరణ శాఖ ఈ విషయాన్ని వెల్లడించింది. ఈక్రమంలోనే రష్యాలోని కామ్చాట్కా ద్వీపకల్పంతో పాటు- జపాన్‌కు కూడా సునామీ హెచ్చరికలు జారీ చేశారు. ఈ హెచ్చరికలు చేసిన కొద్దిసేపటికే రష్యా, జపాన్‌లను సునామీ



తాకింది. జపాన్‌లోని నాలుగు పెద్ద దీవులకు ఉత్తరాన ఉన్న హక్కైడో నుంచి దాదాపు 250 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు- అధికారులు గుర్తించారు. ఇప్పటివరకు ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన ఎలాంటి సమాచారం తెలియలేదు. భూప్రకంపనల నేపథ్యంలో పెట్రోపావ్లోవ్స్క్-కామ్చాట్స్కీ నగరంలోని భవనాలు కంపించాయని రష్యా మీడియా తెలిపింది. దీంతో భయభ్రాంతులకు గురైన ప్రజలు ఇళ్ల నుంచి పరుగులు తీసినట్లు పేర్కొంది. కామ్చాట్స్కీ ప్రాంతంలో విద్యుత్, సెల్‌ఫోన్ సేవల్లో అంతరాయాలు ఏర్పడినట్లు- వివరించింది. అత్యవసర సేవల కోసం ఒక టాస్క్‌ఫోర్స్ టీంను ఏర్పాటుచేసినట్లు- జపాన్ ప్రభుత్వం పేర్కొంది. ఈ ప్రకంపనలకు సంబంధించిన తీవ్రతను తెలిపే వీడియోలు తాజాగా బయటకు వచ్చాయి. ప్రపంచంలోనే ఈ స్థాయిలో భూకంపం రావడం 2011 తర్వాత మళ్లీ ఇప్పుడే. సునామీ హెచ్చరిక సైరన్లు మోగడంతో భయాందోళనకు గురైన ప్రజలు నివాస ప్రాంతాలను వీడుతున్నారు. స్థానిక గవర్నర్ వాలెరీ లిమారెంకో ప్రకారం.. సునామీ మొదట రష్యాలోని కురిల్ దీవులలోని ప్రధాన స్థావరమైన సెవెరో-కురిల్స్క్ తీర ప్రాంతాన్ని తాకింది. ఇక్కడి ఓడరేవు మునిగిపోయింది. ఈ ప్రాంతంలో దాదాపు 2వేల మంది ప్రజలు నివసిస్తున్నారని రష్యా అత్యవసర మంత్రిత్వశాఖ తెలిపింది. వారందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు- వెల్లడించింది. సఖాలిన్ ద్వీపంలోని నివాసితులను ఖాళీ చేస్తున్నామని, అత్యవసర సేవలు పూర్తిసామర్థంతో పనిచేస్తున్నాయని స్థానిక రష్యన్ అధికారి తెలిపారు. ఇక, సునామీ కారణంగా జపాన్‌లో 3 మీటర్ల వరకు అలలు ఎగసిపడుతున్నాయని అక్కడి వాతావరణ శాఖ తెలిపింది. తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు ఎవరూ సముద్రంలోకి వెళ్లొద్దని హెచ్చరికలు చేసింది.

# మూడేళ్ల తర్వాత నల్లగొండ కాంగ్రెస్ నాయకులను నేనే సర్కస్ ఆట ఆడిస్తా

(మొదటి తరువాయి)

పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ అమీర్, మహేశ్వరం హనుమంతు, వెంకట్‌తో పాటు పలువురు నాయకులకు జగదీశ్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి ప్రసంగించారు. 2018లో నల్గొండ నాయకులను ఓడగొట్టే బాధ్యత తీసుకున్నా, అందరిని ఓడించిన.. ఇప్పుడు వీళ్లందరినీ సర్కస్ ఆడించే బాధ్యత తీసుకుంటా, వీళ్ళతో ఆడిస్తా. కాంగ్రెస్ నాయకుల ఉడతా ఊపులకు మేము భయపడం. కేటీఆర్ రేవంత్ రెడ్డిని హౌలే అంటే బండి సంజయ్ ఒకటే ఏడుస్తున్నాడు. బండి సంజయ్‌కి ఏం సంబంధం అసలు? కాంగ్రెస్ మంత్రులు ఏమో మేము అనలేకపోయినా కేటీఆర్ అన్నాడు అని సంతోష పడుతుంటే.. బీజేపీ మంత్రులు ఏమో ఏడుస్తున్నారు. రేవంత్ రెడ్డిని హౌలే అంటేనే మీకు అంత కోపం వస్తుంది కదా.. అలాంటిది తెలంగాణ కోసం చావు అంచులదాకా వెళ్లిన కేసీఆర్‌ని లాగులో తొండలు వేస్తా, గుడ్లు పీకి గోలీలు ఆడుతా, పేగులు తీసి మెడలో వేసుకుంటా, ఉరి తీస్తా, పెట్రోల్ పోసి సంపుతా అన్నప్పుడు కేటీఆర్ హౌలే అని అంటే తప్పేముంది అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు.మోదీ తెలంగాణలో ఈడీ రైడ్స్ కేసీఆర్ మీద బీఆర్ఎస్ పార్టీ మీద చేయిస్తున్నాడు. తమిళనాడులో అక్కడి స్టాలిన్ ప్రభుత్వం మీద ఈడీ రైడ్స్ అవుతున్నాయి.. కానీ ఇక్కడ తెలంగాణలో రేవంత్ ప్రభుత్వాన్ని మోదీ కాపాడుతున్నాడు. మోదీ శత్రుత్వం చూపించాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం మీద, రేవంత్ రెడ్డి మీద చూపించాలి కానీ ఇక్కడ వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ మీద చూపిస్తున్నాడు అని ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు.

# భారత్ పై అమెరికా టారిఫ్ మోత

(మొదటి తరువాయి)

ఉన్నందున వారితో పరిమిత స్థాయిలో వ్యాపారాలు చేస్తున్నాం. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ ఒకటి. ఏ దేశంలో లేని విధంగా వాణిజ్యపరంగా అక్కడ అడ్డంకులున్నాయి. రష్యా నుంచి భారీ స్థాయిలో సైనిక ఉత్పత్తులను భారత్ కొనుగోలు చేస్తోంది. ఉక్రెయిన్‌పై దాడులను ప్రపంచమంతా ఖండిస్తోంది. భారత్, చైనాలు మాత్రం రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటు-న్నాయి. అందుకే భారత్‌పై 25శాతం సుంకాలు అదనంగా పెనాల్టీ కూడా విధిస్తున్నాం. ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానున్నాయని 'ట్రూత్ సోషల్' వేదికగా ప్రకటించారు. ఇటీవల భారత్ సహా పలు దేశాలపై ప్రతీకార సుంకాలు ప్రకటించిన ట్రంప్.. ఆగస్టు 1ని డెడ్‌లైన్‌గా విధించిన విషయం తెలిసిందే. వీటికి సంబంధించి ఏప్రిల్‌లోనే ప్రకటన చేసినప్పటికీ.. చర్చల కోసం వీటి అమలుకు గడువు ఇచ్చారు. ఇక భారత్‌పై సుంకాల విషయంలో ఇటీ-వల స్కాట్లాండ్ పర్యటన సందర్భంగా మాట్లాడారు. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా భారత్ సుంకాలు విధిస్తోందని, అలా చేయడం తగదన్నారు.

# పాక్ ఉగ్రవాదాన్ని వదిలే వరకు సింధూ జలాల రద్దు అమలు చేస్తాం

(మొదటి తరువాయి)

రక్తం కలిసి ప్రవహించవని ఆయన పునరుద్ఘాటించారు. సింధూ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేయడం ద్వారా నెహ్రూ చేసిన తప్పిదాన్ని మోదీ ప్రభుత్వం సరిచేసిందన్నారు. నెహ్రూ నేతృత్వంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దలేమని ఆరు దశాబ్దాలుగా చెబుతూ వచ్చారు. కానీ వాటిని మార్చవచ్చని మోదీ ప్రభుత్వం చేసి చూపించింది. ఆర్టికల్ 370ను రద్దు చేశాం. ఇప్పుడు సింధూ జలాల ఒప్పందాన్ని సరిదిద్దుతున్నాం అని జైశంకర్ చెప్పారు. అప్పటి నెహ్రూ ప్రపంచం శాంతి కోసం కాకుండా బుజ్జగింపు విధానాలతో సింధూ జలాల ఒప్పందంపై సంతకాలు చేశారని తప్పుపట్టారు. మోదీ ప్రభుత్వ ప్రయత్నాల వల్లే ఉగ్రవాదం అనేది ఇవాళ్ల గ్లోబల్ ఎజెండా అయిందని జైశంకర్ చెప్పారు. ఫైనాన్సియల్ యాక్షన్ టాస్క్ ఫోర్క్ ద్వారా పాకిస్థాన్‌పై భారత్ ఒత్తిడి తీసుకురాగలిగిందని, అంతర్జాతీ భద్రతా మండలిలో భారత్‌కు సభ్యత్వం లేకున్నా లష్కరే తొయిబా ప్రాక్సీ ది రిసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్)పై ఆంక్షలు విధించేందుకు యూఎన్‌ను ఒప్పించగలిగిందని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి తనపనేనంటూ టీఆర్ఎఫ్ ప్రకటించుకోవడాన్ని మంత్రి గుర్తు చేశారు.

# రాష్ట్రంలో మరో కొత్త డిస్కమ్ ఏర్పాటు


(మొదటి తరువాయి)

ఉచిత గృహ విద్యుత్, స్కూళ్ళు కాలేజీలకు ఉచిత విద్యుత్ పథకాలన్ని కొత్త డిస్కమ్ పరిధిలోకి తీసుకు రావాలని సూచించారు. రాష్ట్రమంతా ఒకే యూనిట్ గా కొత్త డిస్కమ్ పరిధి ఉండాలని ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. దీంతో ఇపుడున్న డిస్కమ్‌ల పనితీరు మెరుగుపడుతుందని, జాతీయ స్థాయిలో రేటింగ్ పెరుగుతుందని అన్నారు. డిస్కమ్‌ల ఆర్థిక స్థితి గతులను మెరుగుపరిచేందుకు సంస్కరణలు తప్పనిసరని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డిస్కమ్‌ల పునరవ్యవస్తీకరణతో పాటు- విద్యుత్ సంస్థలపై ఇప్పుడు ఉన్న రుణ భారం తగ్గించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రుణాలపై వడ్డీ భారం తగ్గించేందుకు వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. 10 శాతం వరకు వడ్డీ పై తీసుకున్న రుణాలతో డిస్కమ్ లు డీలా పడ్డాయని.. ఈ రుణాలను తక్కువ వడ్డీ ఉండేలా రీ స్ట్రక్చర్ చేసుకోవా లన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలతో పాటు- ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ఎ÷-లాంట్స్ ఏర్పాటు-చేయాలని, జిల్లాలవారీగా అనువైన భవనాలను గుర్తించే బాధ్యతను ఆయా జిల్లాల కలెక్టర్లకు అప్పగించాలని అధికారులకు సూచించారు. యుద్ధ ప్రాతిపదికన అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఇంధన శాఖపై జూబ్లీహిల్స్ నివాసంలో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, సీఎండీ హరీష్, సీఎండీ ముషారఫ్, సీఎండీ వరుణ్ రెడ్డి, సింగరేణి సీఎండీ బలరాం, అనిల్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశం లో పాల్గొన్నారు.

# నిసార్ శాటిలైట్ ప్రయోగం విజయవంతం

(మొదటి తరువాయి)

ఖర్చు చే[illegible]త్మక మిషన్ ద్వారా భూమి ఉపరితలాన్ని పరిశీలించే



విధానంలో విప్లవాత్మక మార్పులు రానున్నాయి. అదేవిధంగా సహజ విపత్తులను, పర్యావరణ మార్పులను ట్రాక్ చేయడంలో నిసార్ ఉపగ్రహం కీలకపాత్ర పోషించనుంది.నిసార్ (నాసా-ఇస్రో సింథటిక్ అపెర్చర్ రాడార్) అనేది ఒక చారిత్రాత్మక ప్రాజెక్టు అని ఇస్రో, నాసా సైంటిస్టులు చెబుతున్నారు. ఇది డ్యూయల్-ఫ్రీక్వెన్సీ సింథటిక్ అపెర్చర్ రాడార్ (నాసా ఎల్-బ్యాండ్, ఇస్రో ఎస్-బ్యాండ్) ను ఉపయోగించి భూమిని మొదటిసారిగా పరిశీలించనుందని తెలిపారు. ఉపగ్రహం నిర్ణీత కక్ష్యలోకి చేరిన తర్వాత అది ప్రతి 12 రోజులకు భూమిని, మంచుతో కప్పబడిన ఉపరితలాలను 242 కిలోమీటర్ల వెడల్పుతో అధిక-రిజల్యూషన్ చిత్రాలతో స్కాన్ చేస్తుందని వెల్లడించారు. అందుకోసం మొదటిసారిగా స్వీప్‌సార్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నట్లు తెలిపారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను
# త్వరితగతిన పూర్తి చేసుకోవాలి





**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**వరంగల్ ప్రతినిధి, 30 జులై, తరంగాలు:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. బుధవారం వరంగల్ జిల్లా గీసుగొండ మండలం వంచనగిరి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను కలెక్టర్ పరిశీలించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో లబ్దిదారులను కలెక్టర్ నేరుగా కలిసి, వారు నిర్మిస్తున్న ఇండ్లను పరిశీలించి ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇసుక ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. గ్రావెల్ ఇసుక సిమెంట్ ఐరన్ ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఇందిరమ్మ లబ్ధిదారుల కొనుగోలు చేయాలని, మేస్త్రీలకు అధిక ధర చెల్లించకూడదని, ప్రభుత్వం నిర్దేశించిన ధరలను మాత్రమే మేస్త్రీలకు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. 500 ఎస్ ఎఫ్ టి వరకే నిర్మించుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం అదే గ్రామంలో గొర్రెలు మేకలకు పశు సంవర్ధక శాఖ ద్వారా వేస్తున్న బ్లూ టంగ్ (నీలి నాలుక) టీకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గొర్రెలలో బ్లూ టంగ్ వ్యాధి నివారణకు టీకాలు వేయడం తప్పనిసరి అని అన్నారు. జిల్లాలో అన్ని గ్రామాలు, మండలాల వారీగా టీకాలు వేసేందుకు ప్రణాళిక తయారు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఈ నెల 29 నుండి ఆగస్టు 8వ తేదీ వరకు బ్లూ టంగ్ (నీలి నాలుక) టీకాలు వేసే కార్యక్రమం నిర్వహించి జిల్లావ్యాప్తంగా 1.58 లక్షల గొర్రెలు, మేకలకు టీకాలు వేయడం జరుగుతున్నదని తెలిపారు. గొర్రెల పెంపకదారులు ముందస్తుగా వ్యాధి ప్రబలకుండా ఈ టీకాలు వేయించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం గ్రామాల్లో పారి శుధ్యం నిర్వహణను పకడ్బందీగా నిర్వహించాలని, ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా పశుసంవర్ధక అధికారి బాలకృష్ణ,పశు వైద్య అధికారి శ్రీనివాస్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26 వేల చెల్లించాలి .

**కాంట్రాక్టు కార్మికుల రెగ్యులరైజేషన్ చేయాలి.**




**పాలేరు ఆర్సీ 30జూలై ( తరంగాలు)** పంచాయతీ క కార్మికులకు కనీస వేతనం 26,000 చెల్లించాలని , కాంట్రాక్టు కార్మికులు రెగ్యులేషన్ చేయాలని, 9 వేల పెన్షన్ పని గంటల పెంపును వ్యతిరేకిస్తూ. బుధవారం తిరుమలా యపాలెం ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ కు వినతి పత్రం పత్రం అందజేశారుఈ సందర్భంగా టియుసిఐ పాలేరు ఏరియా ఉపాధ్యక్షులు మేగడి సైదులు మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మిక వర్గ పరిస్థితి దిగజారే విధంగా రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని అన్నారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులకు వేతనాలను ధరల పెరుగుదలతో సమానంగా పెంచలేదు కార్మిక సంఘాలతో చర్చలు జరపకుండా ఆప్రజాస్వామ్య పాలన కొనసాగించింది, కార్మిక డిమాండ్స్ ను ఖతార్ చేయలేదు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ టైం స్కేల్ విధానాన్ని తీవ్రంగా దుయ్యపట్టి రెగ్యులరైజ్ చేస్తామన్న హామీ నెరవేర్చలేదు. బిఆర్ ఎస్ ప్రభుత్వం కార్మికులను ఉద్యోగులను అన్యాయం చేసిందంటూ గగ్గోలు పెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కార్మికులకు అనేక హామీలను ఇచ్చింది ప్రభుత్వ సంస్థల్లో అన్ని రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్స్ ఉద్యోగులను కార్పొరేషన్ కిందకు వేతనాల పెంపుదల చేస్తామని తీసుకువచ్చి వేతనాల కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికుల సమస్యల పట్ల జూలై 31న జరిగే జిల్లా కేంద్రంలో జరిగే ప్రదర్శనలో కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా ధర్నాను నిర్వహించాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియ మండల నాయకులు డి వెంకన్న, ఎన్ బాబు, బిక్షం, రమేషు, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో 'మల్లేపల్లి'

- వచ్చామా...వెళ్లామా అన్నట్లు వ్యవహరిస్తున్న పంచాయతీ కార్యదర్శి...
- పడకేసిన పారిశుధ్యం..
- ఎక్కడ మురుగు అక్కడే..






**పాలేరు ఆర్సీ, 30జులై (తరంగాలు).** పాలేరు నియోజకవర్గంలో ని కూసుమంచి మండలం, మల్లేపల్లి గ్రామంలో పారిశుధ్యం పడ కేసింది. గ్రామంలో ఎక్కడ చూసినా చెత్త, పిచ్చిమొక్కలు పెరిగి పాములు, కీటకాలకు నిలయంగా మారాయి. గ్రామంలో పంచాయతీ కార్యదర్శి అసలు ఉన్నాడా..? లేడా...? అనే పరిస్థితి ఉందంటే అతిశయోక్తికాదు. డ్రైనేజీల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తచెదారం పేరుకు పోవటంతో మురుగునీరు ముందుకు కదలడం లేదు. కొద్దిపాటి వర్షంపడినా మురుగునీరు రోడ్లపై చేరటంతో రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికితోడు రోజుల తరబడి మురుగునీరు నిలిచిపోవటంతో దోమలు పెరిగిపోయాయి. దీంతో రాత్రి సమయాల్లో దోమలతో ప్రజలు అల్లాడుతున్నారు. దీంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు...

శివారు కాలనీలో సమస్య తీవ్రంగా ఉంది. గ్రామీణ రహదారులవెంట, మురుగు కాలువలు కూడా సక్రమంగా లేకపోవటంతో ఆయా కాలనీ వాసులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. డ్రైనేజీ కాలువలు కూడా సక్రమంగా లేకపోవటంతో మురుగు నీరు రోడ్లపై చేరి రోజులతరబడి నిలిచిపోతుంది. దీంతో రాకపోకలకు కాలనీ వాసులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారికి పక్కనే ఉన్న గ్రామం మల్లేపల్లి లోనే పరిస్థితి ఇలా ఉంటే ఇక మండల కేంద్రానికి దూరంలో ఉన్న గ్రామాలలో పరిస్థితి ఊహించవచ్చు.

**వీధిదీపాలు వెలగక 18నెలలు..**

గ్రామాల్లో డ్రైనేజీ కాలువలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. దీంతో మురుగునీటి ప్రవాహంలేక ఎక్కడ మురుగు అక్కడే నిలిచిపోతుంది. రోడ్ల వెంట పిచ్చి మొక్కలు తొలగించక పోవడంతో చిట్టడవిని తలపిస్తున్నాయి. వీధి దీపాలు వేసే నాథుడు లేక నానా ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. సుమారు 18 నెలలు అవుతుందని, తాను రూ.600ఇంటి పన్నుకూడా కట్టినట్లు గ్రామానికి చెందిన వీరయ్య తన గోడు వెళ్లబోసుకుంటున్నాడు. నిత్యం పాములు, కుక్కలు, తేళ్లు తిరుగుతున్నాయని, ఇటీవల కాలంలో వీధిలైటు వెలగకపోవడంవల్ల గ్రామస్తులను వీధికుక్కలు కరిచిదాడి చేసిన సందర్భాలు ఉన్నట్లు తెలిపారు. కూసుమంచి, ఆయా గ్రామా. ఇటువంటి సంఘట నలు మరలా తలెత్తకముందే ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రత్యేక అధికారులు, మండల అధికారులు, మాజీ ప్రజాప్రతి నిధులు ప్రత్యేక దృష్టిసారించి మల్లేపల్లి గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# కలెక్టర్ ను కలిసిన స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్



**వరంగల్ ప్రతినిధి,30 జూలై, తరంగాలు:** స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొందిన వరంగల్ ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యపాల్ రెడ్డి కు శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్



**మహబూబాబాద్ ప్రతినిధి కేసముద్రం, జూలై 30, (తరంగాలు)** మహబూబాబాద్ కేసముద్రం మండలానికి చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ నీలం దుర్గేష్ - సుహాసిని దంపతుల కుమార్తె దివ్య-ప్రసాద్ ల వివాహ వేడుకలు బుధవారం నాడు హైదరాబాద్ లోని నైనా కన్వెన్షన్ హాలులో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రావుల జడ్పీటీసీ శ్రీనాథ్ రెడ్డి,రావుల రవిచందర్ రెడ్డి, గుగులోత్ వీరు నాయక్,హారిష్ నాయక్, చిలువేరు సమ్మయ్య గౌడ్, భానోత్ వెంకన్న, బిర్రు వెంకన్న, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, ఘనపారపు రమేష్, కమటం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామదేవతలకు పూజలు





**గణపురం, జూలై 30 తరంగాలు:** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శ్రావణమాసం బుధవారం పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతినెల నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా గ్రామ దేవతలకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం నైవేద్యాలు సమర్పించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, ఆలయ నిర్వాహకులు నాగపురి శ్రీనివాస్ గౌడ్,సభ్యులు రౌతు కిషోర్, రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డ పెండ్లికి ఆర్థికసాయం అందజేత



**మహబూబాబాద్, ప్రతినిధి, కేసముద్రం, జూలై 30, (తరంగాలు)** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సబ్ స్టేషన్ తండా (ఎస్టీ కాలనీ)లో తల్లి లేని నిరుపేద కుటుంబానికి చెందిన గుగులోత్ వీరన్న-సునీత దంపతుల కుమార్తె అయిన గుగులోత్ అంజలికి నేడు పెళ్లి. ఐదు సంవత్సరాల కిందట తన తల్లిని కోల్పోయింది. అప్పటి నుంచి తండ్రి సంపాదన మీదే కుటుంబం నడుస్తుంది. తండ్రి రోజువారి కూలిగా పనిచేస్తూ కుటుంబాన్నిపోషిస్తున్నాడు. తన కూతురి పెళ్లి ఖర్చులు కూడా పెట్టలేని పరిస్థితిలో ఉన్నదని కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు బాదావత్ పవన్ కళ్యాణ్ నాయక్ దృష్టికి రావడంతో వెంటనే స్పందించి పెళ్లి అనంతరం జరిగే రిసెప్షన్ (విందు)కు 18 వేల విలువగల వంట సోమాగ్రిను బుధవారం అంజలి కుటుంబ సభ్యులకు అందజేశారు.

# ఏటీసీలను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్, ప్రతినిధి జులై.30, (తరంగాలు)** ఆధునిక సాంకేతికతపై యువతకు శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన అడ్వాన్స్ టెక్నాలజీ, సెంటర్(ఏటీసీ)లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సెంటర్ లో ఈ సంవత్సరం తరగతులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రవేశాలకు సమందించిన ప్రచార పత్రాలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి కలెక్టర్ చాంబర్ లో విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఐటీఐ ప్రిన్సిపాల్ ఎన్. బాబు, , శిక్షణాధికారి ఎస్.ఉప్పలయ్య, సూపరింటెండెంట్ రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# గుండురుగ్రామంలో నూతన రేషన్ కార్డులు పంపిణీ.






**కల్వకుర్తి.జులై 30 తరంగాలు ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గం లోని గుండూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద తెలంగాణ ప్రభుత్వంఎంతోప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను ప్రారంభించడం చాలా సంతోషకరమని రేషన్ కార్డు లబ్ధిదారులు తెలిపారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ వెంకటయ్య తిమ్మసాని నరేందర్, నంబి శంకర్ పోతుగంటి రాజు,బిజాల ముత్తిరెడ్డి మర్యాద సుఖాజీవన్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మంగ శ్యామ్, పోతుగంటి అశోక్, నంబి వెంకటయ్య, మర్యాద తిరుపతి రెడ్డి, మరియు రేషన్ కార్డు లబ్ధిదారులు పోతారపల్లి మైబమ్మ, పోతార పల్లి వెంకటమ్మ , పోతార పల్లి ఇందిరమ్మ, పి కృష్ణయ్య, పి లక్ష్మమ్మ, గోరటి చంద్రమ్మ , పోతర పల్లి పద్మ,తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసీల్దార్ కి శుభాకాంక్షలు తెలియజేసినా కాంగ్రెస్ నాయకులు



**జఫర్గడ్ ప్రతినిధి, జులై 30(తరంగాలు):** మండలనికి నూతన తహసీల్దార్ గా వచ్చిన బైరెడ్డి రాజేష్ రెడ్డిని జిల్లా కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ అనిత సుధాకర్ బాబు, మాజీ ఎంపీటీసీ వెంకటస్వామి, కుల్ల మోహన్ రావు, శంకర్, టౌన్ అధ్యక్షులు సారంగపాని, కోటి , తదితరులు పాల్గొనడం జరిగింది.

# సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి సహకారంతో 5 వేలు ఆర్థిక సాయం



**జులై 30 తరంగాలు ప్రతినిధి** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కంబాలపల్లి అంజయ్య ఇటీవలే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దుడ్డు కృష్ణ యాదవ్ బుధవారం అంజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యంకల్పించారు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో 5 వేల రూపాయలు సమకూర్చి వారి కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కావలి శ్రీశైలం,ఉపాధ్యక్షులు కిరణ్, పర్వతాలు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల్లో పురోగతి సాధించాలి

## -జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్,ప్రతినిధి, జులై.29, ( తరంగాలు)** బుధవారం మినీ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్థానిక సంస్థల, రెవెన్యు అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.అనిల్ కుమార్, వివిధ మండలాల ఎం పి డి ఓ లు, పి డి హౌసింగ్, ఏ ఇ లు, మునిసిపల్ కమిషనర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి కనిపించేలా క్షేత్ర స్థాయిలో చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు. ఒక్కో మండలం వారీగా పై అంశాల అమలు, సాధించిన ప్రగతి గురించి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల విషయంలో అలసత్వము వహించ రాదని, క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహిస్తూ, నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం స్పష్టమైన దిశానిర్దేశంతో పని చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి సాధించాల్సిందేనని స్పష్టం చేశారు. అన్ని మున్సిపల్ పట్టణాలు, గ్రామ పంచాయతీలలో లబ్దిదారుల వివరాలను ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పోర్టల్ లో ఆన్లైన్ లో నమోదు చేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని, వారికి ఉచిత ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని



అన్నారు. మంజూరు అయి సాంక్షన్ ఉత్తర్వులు యిచ్చిన ఇండ్లలో లబ్దిదారులు త్వరగా మార్కింగ్ చేసుకొని బేస్ మెంట్ స్టార్ట్ చేసి పూర్తయ్యేలా చూడాలన్నారు. ఇళ్ల నిర్మాణాలకు సుముఖంగా లేని లబ్దిదారుల నుండి లిఖిత పూర్వకంగా తీసుకోవాలని, వారి స్థానంలో అర్హులైన వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేసేందుకు జాబితా రూపొందించాలని సూచించారు. ప్రభుత్వం జారీ చేసిననూతనమార్గదర్శకాలను పాటిస్తూ, అర్హులైన వారికి డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ పెండింగ్ ఉన్నవో, స్థానిక శాసనసభ్యులు, కమిటీ సభ్యుల తో మాట్లాడి పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కార్యక్రమాన్ని నూటికి నూరు శాతం విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరు చొరవ చూపాలని కలెక్టర్ తెలిపారు.

**సీజనల్ వ్యాదులు ప్రభలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి**

ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని అందుకు ఎం.పి.డి.ఓ, ఎం.పి.ఓ లు గ్రామ పంచాయతీలలో సిబ్బందితో డ్రై డే యాక్టివిటీస్, రోజు వారీగా సమీక్షలు నిర్వహించి పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, అన్ని నివాస ప్రాంతాలలో ఫాగింగ్ చేయించాలని అన్నారు. ఎక్కడ కూడా డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలు వంటివి ప్రబలకుండా చూడాలని, కలెక్టర్ అన్నారు.

ఎం.పి.డి.ఓ లు, స్థానిక తహసిల్దార్ లు స్థానిక హాస్టళ్ళను, పాటశాలలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని, వంట వండే విధానంపై, చుట్టూ పరిసరాల పరిశుభ్రతపై, విద్యార్థుల ఆరోగ్య పరిస్తితులపై అభ్యసన సామర్థ్యాలపై ఒకటికి రెండు సార్లు ప్రత్యేకంగా పర్యవేక్షించి ప్రత్యేక అధికారులకు నివేదికలు పంపలన్నారు.

**విపత్తు నిర్వహణకు ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకొని సంసిద్ధంగా ఉండాలి**

జిల్లాలో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వాటిని సమర్ధవంతంగాఎదుర్కొనేందుకు,సమన్వయంతో ముందు జాగ్రత్త చర్య లు చేపట్టాలని అందుకు సంబందించిన ప్రణాళికలతో సంసిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జెడ్.పి.సీ ఈ ఓ పురుషోత్తం, వివిధ మండలాల ఎం.పి.డి.ఓ లు, హౌసింగ్ డి.ఈ, ఎ.ఈ లు, మునిసిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గూడు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లతో గుండెల నిండా ధైర్యం..

## -సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

## -యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడు నరేష్ నాయక్

**మహబూబాబాద్ ప్రతినిధి కేసముద్రం, జులై 30, (తరంగాలు)** కేసముద్రం మండల కేంద్రంలోని పీక్ల తండా గ్రామపంచాయతీ పరిధి బోడగుట్ట తండాలో మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్ ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహబూబాబాద్ ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు గుగులోతు నరేష్ నాయక్ కొబ్బరికాయ కొట్టి ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో పాల్గొన్నారు. ఈ సంతోషం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే లక్ష్యంతో పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్దిదారుల దీవెనలు మరింత ప్రోత్సాహాన్ని




అందిస్తున్నాయని అన్నారు. మనసుంటే మార్గం ఉంటుంది, పేదవాడికి ఏది ముందు అవసరమో అది ఇస్తున్నాం. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమర్థవంతంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదల కలను నిజం చేస్తూ ఇందిరమ్మ ప్రభుత్వ ఇండ్ల పథకం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకి అనుగుణంగా తమ ప్రభుత్వం ముందుకు పోతోందని ఆయన అన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు ఒక సైనికునిగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుగులోత్ బిచ్యా నాయక్, జగ్న నాయక్, గుగులోత్ భీమా,ఇందిరమ్మ లబ్ధిదారులు, మేస్త్రి, తండావాసులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి

## -వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**వరంగల్ ప్రతినిధి, జులై 30,తరంగాలు :** పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలియజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎస్సైలుగా పదోన్నతి పొందిన, ఇ. రాజు, వి. జయకుమార్, బి. రాజమౌళి, పి. సారయ్య, యం. నరేంద్ర చారి బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పూల బొకేలు అందజేశారు. ఈ సందర్భంగా కు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్రాలను అలంకరించి అభినందనలు తెలియజేసారు. అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా నమ్మకాన్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు అండగా నిలవాలని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పదోన్నతి పొందిన ఎస్ఐలకు సూచించారు.

# ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ పర్యటన వివరాలు




**మహబూబాబాద్,ప్రతినిధి, జులై.30, (తరంగాలు)** మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ నేడు నియోజకవర్గ పరిధిలో పలు ప్రాంతాలలో పర్యటించనున్నారు.ఉదయం 11:00గంటలకు మహబూబాబాద్ మున్సిపల్ కార్యాలయం లో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 12:00గంటలకు ఆర్టీసీ బస్ డిపో నందు ఆర్టీసీ ఉద్యోగుల పదవి విరమణ కార్యక్రమంలో,మధ్యాహ్నం 01:00గంటలకు ఆర్ సి కన్వెన్షన్ నందు డాక్టర్ వెంకట్ రాములు (డి హెచ్ క్యూ వాచ్)మహబూబాబాద్ పదవివిరమణ కార్యక్రమంలోపాల్గొంటారు.మధ్యాహ్నం 03:00గంటలకు కేసముద్రం మున్సిపాలిటీ పరిధి సబ్ స్టేషన్ తండా లో తీజ్ వేడుకలో పాల్గొంటారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# నా ఊపిరి ఉన్నంతవరకు పేద ప్రజలకు సేవ చేస్తా ! ఎమ్మెల్యే బాలు నాయక్

**-93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు పంపిణీ.**
**-దేవరకొండ నియోజకవర్గానికి కొత్తగా రేషన్ కార్డులు 11736.**
**-40% రెసిడెన్షియల్ స్కూళ్లలో డైట్ చార్జీలు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనిది.**
**-26 లక్షల మంది పేర్లను కొత్త రేషన్ కార్డులో చేర్చడం జరిగింది.**
**-మూడేళ్లు కాదు 30 ఏళ్ల అయినా బి ఆర్ ఎస్ రాదు.**
**-స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలి.**





**దేవరకొండ,జులై:30(తరంగాలు )**
డిండి రిజర్వాయర్ నుండి ఆయకట్టుకు సాగినీరు రైతులతో కలిసి విడుదల చేసిన ఎమ్మెల్యే బాలునాయక్.దేవరకొండ పట్టణ కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్ యార్డులో దేవరకొండ మండలంలో నూతనంగా మంజూరైన ఆహార భద్రత కార్డులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే బాలు నాయక్ బుధవారము పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను పేద ప్రజలకు రాష్ట్రమంతటా అందజేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. గత పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు గానీ ఇండ్ల పంపిణీ కార్యక్రమం గాని చేయలేదని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారములోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ అందులో భాగంగా కొత్తగా 5లక్షల 60 వేల కొత్త రేషన్ కార్డులు ప్రజలకు అందజేస్తున్నామని అన్నారు. 26 లక్షల మంది పేర్లను కొత్తగా రేషన్ కార్డులో నమోదు చేయడంతో పాటు దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుపరుస్తూ ఉచిత గ్యాస్ సన్న వడ్లకు రూ. 500 బోనస్ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం గృహాలకు 200 యూనిట్స్ వరకు ఉచిత కరెంటు రైతులకు రుణమాఫీ రైతు భరోసా వంటి పథకాలను గడిచిన సంవత్సరం నర లోపు నుండి అమలు చేశామని చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేస్తే మళ్లీ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేస్తున్నామని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ నామరూపాలు కూడా లేకుండా పోతుందని, ఆ పార్టీకి ప్రజలు ఓట్లు వేసే ప్రసక్తి లేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వస్తున్న ఆదరణను చూసి బి ఆర్ ఎస్ పార్టీ తట్టుకోలేకపోతుందని ఏదేదో పిచ్చిగా మాట్లాడుతున్నారని అన్నారు. గతంలో ఐఏఎస్ అధికారులను కూడా మీ తొత్తుగా వాడుకున్నారని, కాంగ్రెస్ ప్రజా పాలనలో అధికారులధ్వరా సలహాలు సూచనలు తీసుకుంటూ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, దేవరకొండ నియోజకవర్గం లో నేను ఉన్నంతవరకు పేద ప్రజలకు సేవ చేస్తానని ప్రజలకు ఏ ఆపద వచ్చినా నేను ఉన్నానని మర్చిపోకూడదని నా ఊపిరి ఉన్నంతవరకు ప్రజలకు సేవ చేస్తానని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి ఎంపి సిరాజ్ ఖాన్ రామ్సింగ్ నాయక్ యూనిస్ ఖాన్ మండల ముఖ్య నాయకులు మాజీ జడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు ప్రభుత్వ అధికారులు పార్టీ కార్యకర్తలు మహిళలు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేరం చేసిన వారు ఎవరైనా శిక్ష నుండి తప్పించుకోలేరు

**-జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్**
**-భార్యను హత్య చేసిన కేసులో కీలక తీర్పునిచ్చిన అదనపు సెషన్స్ జడ్జి నారాయణ**
**-భార్యను హత్య చేసిన కేసులో భర్తకు జీవిత ఖైదు,రూ.2000 జరిమాన**



**జగిత్యాల జిల్లా ,జులై:30(తరంగాలు )**
జగిత్యాల జిల్లా కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని యెకిన్ పూర్ కి చెందిన ఎర్ర చంద్రయ్య అతని భార్య గంగరాజు కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తుండేవారు. మద్యానికి బానిసైన చంద్రయ్య రోజు మద్యం సేవించి భార్య గంగరాజు, అతని కొడుకును వేధిస్తూ ఉండేవాడు. 2022 అక్టోబర్ 29 వ తేదీన ఇంట్లో ఎవరు లేని సమయంలో చంద్రయ్య మద్యం మత్తులో ఇంటి వద్ద ఉన్న గంగరాజు తో ఘర్షణ పడి ఆమెని చంపివేసి ఆమె ఒంటి పై ఉన్న బంగారాన్ని తీసుకొని ఆమెను ఒక మూటలో కట్టి యెకిన్ పూర్ గ్రామ శివారులో గల ఎస్సారెస్పీ కెనాల్ లో పడి వేయడం జరిగింది. మృతురాలు యొక్క కొడుకు సుధీర్ ఫిర్యాదు మేరకు కోరుట్ల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు హత్య చేసిన నిందితుడుడైన చంద్రయ్యను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా సాక్ష్యులను విచారించిన న్యాయమూర్తి అదనపు సెషన్స్ జడ్జి సుగాలి నారాయణ, నిందితుడు అయిన ఎర్ర చంద్రయ్య పై నేరం రుజువు కావడంతో అతనికి జీవిత ఖైదుతో పాటు, రూ.2000 జరిమాన విధిస్తూ తీర్పు వెలువరించారు.
సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించు కోలేరని పోలిసులు,ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ సూచించారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన అడిషనల్ పీ.పీ మల్లేశం, అప్పటి ఇన్వెస్టిగేషన్ ఇన్స్పెక్టర్ లు రాజశేఖర్ రాజు, ప్రవీణ్ కుమార్, సి ఎం ఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ గణేష్,సి ఎం ఎస్ కానిస్టేబుల్స్ రాజు, కిరణ్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారని తెలిపారు.

# ఇందిరమ్మ ఇంటి తొలి గృహప్రవేశం

**-హాజరైన ఎమ్మెల్యే మేఘా రెడ్డి**
**-దంపతులకు నూతన వస్త్రాలు అందించి అభినందించిన ఎమ్మెల్యే**
**-ఇందిరమ్మ రాజ్యంలో నెరవేరిన సొంత ఇంటి కల**
**-ఆనందం వ్యక్తం చేసిన లబ్ధిదారులు**
**-ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదల సొంతింటి కల నెరవేరింది**



**వనపర్తి జిల్లా ,జులై:30(తరంగాలు )**
ఎన్నో ఏళ్లుగా సొంతింటి నిర్మాణం కోసం కలలు గన్న కుటుంబాలు నేడు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలతో వారి సొంతింటి కలలను నెరవేర్చుకుంటున్నారు
ఈ సందర్భంగా శాసనసభ్యులు మేఘా రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు వనపర్తి నియోజకవర్గం ఏదుల మండలం చీర్కపల్లి గాంధీనగర్ కాలనీలో దేవరీ రేణుక భర్త ఎల్ల స్వామి నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి బుధవారం వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి హాజరయ్యారుఈ సందర్భంగా ఎమ్మెల్యే గృహ నిర్మాణం చేసుకున్న కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు అందించి అభినందించారు
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 10 సంవత్సరాల కాలంలో ఇల్లు లేని నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు అనుభవించారని నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయల ఖర్చుతో సొంతింటి కల సహకారం చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు వనపర్తి నియోజకవర్గ మొత్తంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం అవుతున్నాయని మరో 2000 ఇండ్లను అదనంగా మంజూరు చేయించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారుఈ మూడేళ్ల కాలంలో నియోజకవర్గంలో పూరిగుడిసె, రేకుల ఇల్లు, పాత మట్టి మిద్దెలు లాంటివి లేకుండా అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి ఇంటి ఇబ్బందులు తొలగించి సొంత ఇంటి కల నెరవేరుస్తామన్నారు గోపాల్పేట ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశీలరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రఘు యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కొంకి వెంకటేష్, రేవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జమ్మి మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పందెం సుఖేందర్ రెడ్డి, సురేష్ గౌడ్, బాలస్వామి, చీర్కపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరశురాములు, వెంకటస్వామి, రవి, కాశీం, రామకృష్ణ, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగ విరమణ సందర్భంగా ఆత్మీయ సన్మానోత్సవం నిర్వహించిన- ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు

**ఉపాధ్యాయ వృత్తిలో 39 సంవత్సరాలుగా అమూల్యమైన సేవలందించిన - గెజిటెడ్ హెడ్మాస్టర్ మాదాసి చంద్రమౌళి**





**ఖానాపురం,జులై:30(తరంగాలు )**
వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలం పరిధిలోని కొత్తూరు జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా గెజిటెడ్ హెడ్ మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న మాదాసి చంద్రమౌళి టీచర్ లాస్ట్ వర్కింగ్ డే కావున ఉపాధ్యాయ బృందం, ప్రధానోపాధ్యాయులు, ఏ ఏపిసికమిటీ, విద్యార్థులు బుధవారం. 29-07-2025 న గెజిటెడ్ హెచ్ఎం చంద్రమౌళి ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మాన కార్యక్రమం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సంపేట నియోజకవర్గంలోని మండల విద్యాశాఖ అధికారులు, రిటైర్డ్ టీచర్లు, రిటైర్డ్ హెచ్ఎంలు మరియు రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయవృత్తిలో 39సంవత్సరాలుగాఅమూల్యమైన సేవలు అందించినందుకు అభినందించి ఘనంగాసన్మానించడం. జరిగింది. ఈ కార్యక్రమంలో నవభారత్ జాతీయ దినపత్రిక నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి ఈదుల అరుణ, కృష్ణ హాజరై వారి యొక్క మామగారైన చంద్రమౌళి ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు తమ పిల్లలపై ఒత్తిడి చేయకూడదు కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్



**కల్వకుర్తి.జులై 30 తరంగాలు ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణంలో కల్వకుర్తి మున్సిపల్ కమీషనర్ ఈరోజు మైనారిటీ గర్ల్స్ కాలేజ్ లో పేరెంట్ టీచర్ మీటింగ్ కి ముఖ్యఅతిథిగా కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులను తల్లిదండ్రులు ఒత్తిడికి గురిచేయకుండా వారిని చదవనివ్వాలని సూచించారు. అలాగే విద్యార్థులు క్రమం తప్పకుండా సమయపాలన పాటిస్తూ మంచిగా చదువుకోవాలని సూచించారు.అలాగే వ్యాస రచన పోటీల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు మెమెంటోస్ ఫస్ట్. సెకండ్.థర్డ్. ప్రైజ్ లు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశం లో కాలేజ్ ప్రిన్సిపాల్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పర్యావరణ ఇంజనీర్ టీచర్స్. సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆసుపత్రి లో ఆపరేషన్ లేకుండ నార్మల్ డెలివరి లు చేయాలి

**ఉప వైద్య అధికారి డా,శిల్పిని**



**భువనగిరి,జులై:30(తరంగాలు )**
ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆపరేషన్ లేకుండా,డెలివరీ లు చేయాలనీ ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ లను,ఆదేశించిన యాదాద్రి,భువనగిరి జిల్లా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డా,శిల్పిని ఈ సందర్భంగా అమ్మకు,భరో సో కార్యక్రమం లో భాగంగా జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ,ఆసుపత్రి ని సందర్శించి, ప్రసవ సేవలు ఎలా జరుగుతున్నాయని డాక్టర్ లను వైద్య సిబ్బంది ని అడిగి తెలుసు కున్నారు.అదే విధంగా మహిళలు ప్రసవ సేవలు ప్రభుత్వ ఆసుపత్రి లోనే పొందాలని అన్నారు. ఈనెలో ప్రసవానికి ఉన్న గర్భిణీ స్త్రీలను ప్రత్యేకంగా కలిసి వారి ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు. అలాగే బీబీనగర్ గ్రామానికి చెందిన,గుండె విజయ ను కలిసి ప్రత్యేక న్యూట్రిషన్ కిట్ ను అందజేశారు.ఈ కార్యక్రమం లో ప్రభుత్వ వైద్య అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రష్యా సునామీతో ప్రపంచ దేశాల అప్రమత్తం

**జపాన్ తీరంతో పాటు, అమెరికాలోనూ ప్రభావం**
**ప్రజలను అప్రమత్తం చేసిన ఆయాన దేశాలు**
**సముద్ర తీరంలో ఎగిసి పడుతున్న రాకాసి అలలు**
**చైనాలోనూ వాతావరణ బీభత్సం..భారీగా వర్షాలు**



**మాస్కో, జూలై 30 తరంగాలు**
రష్యాలోని కామ్చాట్కా ద్వీపకల్పంలో బుధవారం 8.8 తీవ్రతతో భారీ భూకంపం సంభవించడంతో దీని ప్రభావంతో రష్యా, జపాన్ తీర ప్రాంతాలను సునామి తాకింది. పలుచోట్ల రాకాసి అలలు ఎగసిపడుతున్నాయి. వీటితో పాటు- ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు, దీవులకు సునామి ముప్పు పొంచి ఉంది. అమెరికాలోని ద్వీప రాష్ట్రం హవాయి మొత్తానికి సునామి హెచ్చరిక జారీ అయింది. అలలు ఆరు అడుగుల ఎత్తు వరకు ఎగసిపడుతున్నాయి. రాష్ట్రం మొత్తం సునామి సైరన్లు వినిపించాయి. దాంతో పర్యాటకులు, స్థానికులు తమ స్వస్థలాలను వీడి ఎత్తైన ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. ఒక్కసారిగా రాష్ట్ర ప్రజలంతా తరలుతుండటంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రోడ్లన్నీ కారులతో బారులు తీరాయి. ఆ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఇక అలస్కాలోని కొన్ని ప్రాంతాలను అమెరికా వాతావరణ విభాగం అప్రమత్తం చేసింది. అమెరికా వాతావరణ విభాగం కీలక హెచ్చరిక జారీ చేసింది. సునామి తీవ్రతను తేలిగ్గా తీసుకోవద్దని, ఫొటోల కోసం తీరానికి వెళ్లొద్దని చెప్పింది. ఒక్క అలతో సునామి రాదని, అలలు పెద్దసంఖ్యలో వస్తాయని, సముద్రం నుంచి తీరానికి వచ్చే నీటి పరిమాణం భారీగా ఉంటుందని వెల్లడించింది. ఇదిలాఉంటే.. జపాన్ తీర ప్రాంతంలోని 9 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తోంది. చైనాకు ఈ ప్రకృతి విపత్తు ముప్పు పొంచి ఉంది. సునామినే కాకుండా సైక్లోన్ ప్రమాదమూ ఉంది. దాంతో షాంఘైలోని 28 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. విమానాలు, బోట్ సర్వీసులను నిలిపివేశారు. ప్రస్తుతం తూర్పు చైనాలో ఈదురుగాలులు, భారీ వర్షాలు కురుస్తున్నాయి. రష్యాలో తూర్పు ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున వచ్చిన భారీ భూకంపం కారణంగా దాంతోపాటు- చుట్టు-పక్కల దేశాలపై సునామి అలలు విరుచుకు పడ్డాయి. అలలు తాకిన దీవుల్లో రష్యా అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. ఈ సునామి వల్ల ఆయా ప్రాంతాల్లో వరదలు సంభవించాయి. పలు నిర్మాణాలు దెబ్బతిన్నాయి.

# నోట్ల కట్టల కేసులో జస్టిస్ వర్మపై సుప్రీం ఆగ్రహం

**తప్పు లేకుంటే ముందే ఎందుకు స్పందించలేదని ప్రశ్న**



**న్యూఢిల్లీ,జూలై 30 తరంగాలు**
నోట్ల కట్టల వ్యవహారం కేసు జస్టిస్ యశ్వంత్ వర్మను వెంటాడుతోంది. ఇక త్రిసభ్య విచారణ కమిటీ- ఇచ్చిన నివేదికను సవాల్ చేస్తూ యశ్వంత్ వర్మ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. దీనిపై బుధవారం సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. కమిటీ విచారణ జరిపి నివేదిక సమర్పించింది. నోట్ల కట్టలు వర్మవిగా కమిటీ- తేల్చింది. అయితే కమిటీ ఇచ్చిన నివేదికను సవాల్ చేస్తూ వర్మ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు.వర్మ తరఫున ప్రముఖ న్యాయవాది కపిల్ సిబల్ వాదించారు. న్యాయమూర్తిని తొలగించాలని అంతర్గత విచారణ ప్యానెల్ చేసిన సిఫార్సు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. మీ ప్రవర్తన నమ్మశక్యంగా లేదని.. రాజ్యాంగ విరుద్ధమని భావిస్తే విచారణకు ఎందుకు హాజరయ్యారని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై ముందే సవాల్ చేయాల్సింది కదా? అని అసహనం వ్యక్తం చేసింది. న్యాయపరమైన తప్పులు జరిగినప్పుడు చర్య తీసుకునే హక్కు చీఫ్ జస్టిస్‌కు ఉంటుందని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. మార్చి 14న జస్టిస్ యశ్వంత వర్మ నివాసంలోని స్టోర్ రూమ్‌లో అగ్నిప్రమాదం జరిగింది. రాత్రి 11:43 గంటలకు అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని చెల్లాచెదురుగా పడి ఉన్న నగదును గుర్తించారు. అనంతరం ఈ సమాచారాన్ని ఉన్నతాధికారులకు చేరవేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. నగదు వీడియోలను రికార్డ్ చేసి ఢిల్లీ పోలీసులు.. సీనియర్ అధికారులకు పంచారు. అనంతరం భారత ప్రధాన న్యాయమూర్తికి సమాచారం అందించారు. దీంతో అప్పటి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఖన్నా విచారణకు ఆదేశించారు. దాదాపు రూ.15 కోట్ల వరకు నగదు ఉంటు-ందని సమాచారం. భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని సుప్రీంకోర్టు కొలీజియం.. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసింది. కానీ ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించొద్దని సూచించింది.

# ఆపరేషన్ శివశక్తి... ఇద్దరు ఉగ్రవాదులు హతం




**శ్రీనగర్ జూలై 30 తరంగాలు**
మన దేశంలోకి చొరబడేందుకు ప్రయత్నించిన ఇద్దరు ఉగ్రవాదులను ఆపరేషన్ శివశక్తి చేపట్టి మట్టుబెట్టినట్టు సైన్యాధికారులు బుధవారం తెలిపారు. జమ్ము కశ్మీర్‌లోని పూంఛ్ జిల్లాలో నియంత్రణ రేఖ వద్ద ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. మంగళవారం రాత్రి ఇద్దరు లేదా ముగ్గురు ఉగ్రవాదులు కల్సియాన్-గుల్పూర్ ప్రాంతంలో సరిహద్దు దాటి రావడానికి ప్రయత్నించినప్పుడు ఈ ఎన్‌కౌంటర్ ప్రారంభమైంది.నిఘా వర్గాల సమాచారం మేరకు ఈ ఆపరేషన్ చేపట్టామని అధికారులు తెలిపారు. 'తక్షణ చర్య, కచ్చితమైన తుపాకుల ప్రయోగం దుర్మార్గపు ప్రణాళికలను తిప్పి కొట్టాయి' అని సైన్యం 16వ పటాలం ఎక్స్‌లో పోస్ట్ చేసింది.

# బెంగళూరులో అల్‌ఖైదా టెర్రర్ మాడ్యూల్.. మాస్టర్‌మైండ్ పర్వీన్ అరెస్ట్



**బెంగళూరు జూలై 30 తరంగాలు**
భారతదేశంలో అల్‌ఖైదా టెర్రర్ మాడ్యూల్‌ను నడుపుతున్న ప్రధాన సూత్రధారిని భద్రతా బలగాలు చాకచక్యంగా పట్టుకున్నాయి. అల్‌ఖైదా కార్యకలాపాలకు మాస్టర్‌మైండ్‌గా భావిస్తున్న 30 ఏండ్ల షామా పర్వీన్‌ను గుజరాత్ ఏటీఎస్ బృందం బెంగళూరులో అరెస్టు చేసింది. దేశానికి వ్యతిరేకంగా కుట్రలకు పాల్పడ్డ సంగతిని ఆమె పోలీసుల విచారణలో అంగీకరించినట్టు తెలిసింది. సోషల్ మీడియాలో జిహాద్ కంటెంట్‌ను వ్యాప్తి చేస్తూ ప్రజల్ని తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నించినట్టు నేరాన్ని ఆమె అంగీకరించారు. ఆమెకు వ్యతిరేకంగా డిజిటల్ సాక్ష్యాలు లభించాయని.. గతవారం భద్రతా బలగాలకు చిక్కిన నలుగురు అల్‌ఖైదా సభ్యులు ఆమె గురించి చెప్పారని ఏటీఎస్ డీఐజీ సునీల్ చెప్పారు


# ఆ గ్రహశకలం చంద్రుడిని ఢీకొడితే భూమిపైనా తీవ్ర ప్రభావం..!



ఓ గ్రహశకలం అంతరిక్షంలో చంద్రుడివైపు దూసుకెళుతోందని, అది 2032లో చంద్రుడిని ఢీకొట్టే ప్రమాదం ఉందని నాసా శాస్త్రవేత్తలు తెలిపారు. దాదాపు 15 అంతస్తుల భవనం పరిమాణంలో ఉన్న ఆ గ్రహశకలం ఢీకొడితే చంద్రుడి ఉపరితలంపై ఏకంగా 800 అడుగులమేర భారీ గుంత ఏర్పడుతుందని వారు వెల్లడించారు. దాని ప్రభావం భూమిపైనా పడుతుందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు.నాసా జేమ్స్ వెబ్ స్పేస్ టెలీస్కోప్ గుర్తించిన ఆ గ్రహశకలాన్ని '2024yr4' గా వ్యవహరిస్తున్నారు. అయితే ఆ గ్రహశకలం చంద్రుడిని ఢీకొట్టే అవకాశం స్వల్పంగా మాత్రమే ఉందని సైంటిస్టులు చెబుతున్నారు. '2024yr4' గ్రహశకలం చంద్రుడిని ఢీకొడితే భారీ విస్ఫోటనం ఏర్పడుతుందని, గ్రహశకలం ముక్కలైపోతుందని నాసా శాస్త్రవేత్తలు చెప్పారు. ఆ గ్రహశకలం ముక్కలు భూమివైపు వస్తాయని, వాటివల్ల భూకక్ష్యలో తిరగుతున్న ఉపగ్రహాలకు ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తంచేశారు.చంద్రుడిని ఢీకొట్టి ముక్కలైన గ్రహశకలంలో ఒక్కొక్క ముక్క ఒక్కో మీటర్ పరిమాణంలో ఉండే అవకాశం ఉందని, ఆ భారీ గ్రహశకలం ముక్కలు ఢీకొడితే భూకక్ష్యలోని ఉపగ్రహాలు దెబ్బతింటాయని సైంటిస్టులు చెబుతున్నారు. ప్రస్తుతం భూమి చుట్టూ సుమారు 10 వేలకు పైగా యాక్టివ్ ఉపగ్రహాలు తిరుగుతున్నాయని, మరో 25 వేల వరకు అంతరిక్ష వ్యర్థాలు ఉన్నాయని నాసా శాస్త్రవేత్తలు తెలిపారు.

# బాలిక కడుపులో అర కేజీ జుట్టు

**ముంబై జూలై 30 తరంగాలు**



మహారాష్ట్రలోని అమరావతికి చెందిన పదేళ్ల బాలికకు శస్త్ర చికిత్స చేసి అర కేజీ జుట్టును తొలగించారు. ఈ బాలిక 5-6 నెలల నుంచి వాంతులు, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం వంటి సమస్యలతో బాధపడుతున్నది. ఆమెను 20 రోజుల క్రితం ఈ ప్రైవేట్ దవాఖానకు తీసుకొచ్చారు. ఆమెకు డాక్టర్ ఉష గజ్భియే వైద్య పరీక్షలు చేసి, కౌన్సెలింగ్ చేశారు.అప్పుడు ఆ బాలిక తనకు జుట్టును తినే అలవాటు ఉందని తెలిపింది. ఆ జుట్టు కడుపులో ఓ బంతి మాదిరిగా చుట్టుకుని ఉందని పరీక్షల్లో తేలింది. సర్జరీతో దానిని తొలగించాక బాధితురాలు ఇప్పుడు ఆహారం సక్రమంగా తింటున్నది.


# ప్రపంచంలో అత్యధిక వలసదారులు భారత్ నుంచే

## ఐక్యరాజ్యసమితి నివేదిక



**న్యూఢిల్లీ, జూలై 30 తరంగాలు**
ఏమిటీ.. ఏ దేశంలో చూసినా భారతీయులే కనబడుతున్నారు.. విదేశాల్లో మనవారు అంతమంది ఉన్నారా? అన్న అనుమానం మీకు ఎప్పుడైనా కలిగిందా? మీ అనుమానం నిజమే.. ఐక్యరాజ్యసమితి వెల్లడించిన గణాంకాలు కూడా ఆ విషయాన్నే నిర్ధారిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వలసదారుల్లో అత్యధికం భారతీయులే అని ఐరాస వెల్లడించింది. 2024 నాటికి ప్రపంచ వ్యాప్తంగా 1.85 కోట్ల మంది ప్రవాస భారతీయులు ఉన్నట్టు, ఇది ప్రపంచ వలసదారుల్లో 6 శాతం అని తెలిపింది.ఒకప్పుడు సౌదీ అరేబియా, పాకిస్థాన్ దేశాలకే పరిమితమైన భారతీయ వలస సముదాయం ఇప్పుడు పశ్చిమ దేశాలకు బదిలీ అయ్యింది. పశ్చిమాసియాలోని ఇండియన్ డయాస్పొరాను తీసుకుంటే యూఏఈలోని మొత్తం జనాభాలో 40 శాతం (ఇంచుమించు మూడో వంతు) భారతీయ వలసదారులే ఉన్నారు. ఇక అమెరికాలో ఇండో అమెరికన్లు రెండో అతిపెద్ద ఆసియన్ గ్రూప్‌గా ఉన్నారు. మొదటి స్థానంలో చైనీస్ అమెరికన్లు ఉన్నారు.


# పిల్లలు యూట్యూబ్ వాడకంపై ఆస్ట్రేలియా నిషేధం




**ఆస్ట్రేలియా జూలై 30 తరంగాలు**
పదహారేండ్లలోపు పిల్లలు యూట్యూబ్ వినియోగించడంపై ఆస్ట్రేలియా ప్రభుత్వం నిషేధం విధించింది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ లాంటి సామాజిక మాధ్యమాలను పిల్లలు వినియోగించడంపై ఇప్పటికే నిషేధం విధించగా, తాజాగా ఈ జాబితాలో యూట్యూబ్‌ను కూడా చేర్చింది. ఈ ఏడాది డిసెంబర్ నుంచి ఈ నిషేధం అమల్లోకి వస్తుంది.ఈ సామాజిక మాధ్యమాల్లో కంటెంట్ పిల్లలకు హానికరంగా మారిందని ఆస్ట్రేలియా ప్రభుత్వం తెలిపింది. సోషల్ మీడియాలో నిర్ణీత వయసు కంటే తక్కువ ఉన్న వారికి ఖాతాలు ఓపెన్ చేసేందుకు అనుమతి ఇచ్చే సంస్థకు 4.95 కోట్ల డాలర్ల జరిమానా విధించనున్నట్టు హెచ్చరించింది.

# భారత్‌కు సునామీ ముప్పులేదు..

**స్పష్టం చేసిన ఇన్‌కాయిస్**



**న్యూఢిల్లీ, జూలై 30 తరంగాలు**
రష్యా తీరం కంచట్కా ద్వీపకల్పంలోని పెట్రోపావ్లోవ్స్క్ తూర్పుదిశగా 136 కిలోమీటర్ల దూరంలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దాని తీవ్రతను 8.8గా గుర్తించారు. ఈ భూకంపం తీవ్రతవల్ల రష్యాతోపాటు జపాన్ అమెరికా తీర ప్రాంతాలను సునామీ తాకింది. దాంతో భారత్‌కు కూడా సునామీ ముప్పు పొంచి ఉందా..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అనుమానాలపై 'ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ ' స్పందించింది. భారత్‌కు ఎలాంటి సునామీ ముప్పు లేదని స్పష్టం చేసింది. హిందూ మహాసముద్ర తీర ప్రాంతాలకు కూడా ఎలాంటి ముప్పు లేదని తెలిపింది. ఈ మేరకు ఇన్‌కాయిస్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు చేసింది. కాగా కంచట్కా తూర్పు తీరంలో 8.8 తీవ్రతతో భూకంపం వచ్చింది. అనంతరం సునామీ ఉద్భవించింది.అయితే ఈ భూకంపంవల్ల భారత్‌కు సునామీ ముప్పు లేదని, హిందూ మహాసముద్ర తీర ప్రాంతాలకు కూడా ఎలాంటి ముప్పు లేదని ఇన్‌కాయిస్ తన పోస్టులో వెల్లడించింది. ఇదిలావుంటే భూకంపం తర్వాత రష్యా, జపాన్‌తోపాటు ఉత్తర పసిఫిక్‌లోని పలు తీరప్రాంతాలను సునామీ తాకింది. అమెరికాలోనూ సునామీ హెచ్చరికలు జారీచేశారు.

# బిజినెస్

## ఐఫోన్ 17 సిరీస్‌లో కెమెరా, డిజైన్‌లో పెద్ద అప్‌గ్రేడ్‌లు ఇవేనా? ధర ఎంత ఉంటుంది?



ఈ సంవత్సరం ఆపిల్ తన కొత్త ఐఫోన్ మోడల్‌తో ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులను ఆకర్షించడానికి మరోసారి సిద్ధంగా ఉంది. కంపెనీ రాబోయే ఐఫోన్ 17 సిరీస్ గురించి గత కొన్ని నెలలుగా చర్చలు, లీక్‌లు వస్తున్నాయి. ఆపిల్ త్వరలో ఐఫోన్ 17 సిరీస్‌ను విడుదల చేయవచ్చని టెక్ నిపుణులు చెబుతున్నారు. ఇందులో మొత్తం నాలుగు మోడళ్లు ఉంటాయి. ఐఫోన్ 17, ఐఫోన్ 17 ఎయిర్, ఐఫోన్ 17 ప్రో, ఐఫోన్ 17 ప్రో మాక్స్. అయితే ప్రస్తుతం వెలువడుతున్న లీకులు, నివేదిక ప్రకారం చూస్తే..

iOS 26, కొత్త టెక్నాలజీతో..

ఐఫోన్ 17 సిరీస్ ఆపిల్ తాజా ఆపరేటింగ్ సిస్టమ్ iOS 26 ను పొందుతుంది. ఇది “లిక్విడ్ గ్లాస్” డిజైన్, కొత్త ఆపిల్ ఇంటెలిజెన్స్ ఫీచర్లతో రానుంది. అయితే పూర్తిగా AI ఆధారిత సిరి వెర్షన్ 2026లో ప్రారంభించనుంది.


**డిజైన్, డిస్‌ప్లే, సైజ్‌లో కొత్తగా ఏమి ఉంటుంది?**

ఐఫోన్ 17 ప్రో మాక్స్ డిజైన్ మునుపటి ఐఫోన్ 16 ప్రో మాక్స్‌ని పోలి ఉంటుంది. ముందు వైపు పెద్దగా మార్పు ఉండదు. కానీ వెనుక ప్యానెల్‌లో పెద్ద మార్పు ఉంటుందని చెబుతున్నారు. నివేదికల ప్రకారం.. కెమెరా మాడ్యూల్ ఇప్పుడు కొత్త క్షితిజ సమాంతర స్ట్రిప్‌లో కనిపిస్తుంది. ఇది ఫోన్ మొత్తం వెడల్పును విస్తరించి, బాడీ రంగుతో సరిపోతుంది. ఈసారి కూడా స్క్రీన్ పరిమాణం అలాగే ఉంటుందా?

## ఇన్ఫోసిస్‌లో 20 వేల ఉద్యోగాలు..

# టీసీఎస్ లేఆఫ్స్ వేళ ఇన్ఫీ కీలక ప్రకటన

భారత్‌లోని అతి పెద్ద ఐటీ సర్వీసుల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ పెద్ద ఎత్తున లేఆఫ్స్ ప్రకటించి ఉద్యోగులకు షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది కల్లా తన మొత్తం ఉద్యోగుల్లో 2 శాతం అంటే దాదాపు 12,200 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ప్రకటించింది. టీసీఎస్‌లో ఉద్యోగుల తొలగింపు వేల దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ తాజాగా కీలక ప్రకటన చేసింది. ఈ ఏడాది సుమారు 20 వేల మంది కాలేజ్ గ్రాడ్యుయేట్లను నియమించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించింది. ఓ జాతీయ మీడియాతో ఇన్ఫీ సీఈఓ సలీల్ పరేఖ్ మాట్లాడుతూ ఈ





విషయాన్ని వెల్లడించారు. ఇక ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 17 వేల మందికిపైగా ఉద్యోగులను నియమించుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై కంపెనీ ఎక్కువగా దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే భారీగా హైరింగ్‌కు సిద్ధమవుతున్నామని సీఈఓ తెలిపారు.‘ఈ ఏడాది మొదటి త్రైమాసికంలోనే 17 వేల మందికి పైగా నియమించుకున్నాం. మొత్తం 2025 సంవత్సరానికి 20 వేల మంది కాలేజ్ గ్రాడ్యుయేట్లను నియమించుకోవాలని భావిస్తున్నాం. కృత్రిమ మేధస్సు , డిజిటల్ మార్పులు, తదితర రంగాల్లో ఇన్ఫోసిస్ ఇప్పటికే పెట్టుబడులు పెట్టింది. ఇప్పటివరకు సంస్థ దాదాపు 2.75 లక్షల మంది ఉద్యోగులకు వివిధ స్థాయిల్లో డిజిటల్, ఏఐ నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చింది’ అని సీఈఓ వెల్లడించారు.

# మళ్లీ భగ్గుమన్న బంగారం ధరలు..

## కొన్ని గంటల్లోనే రేట్లు తారుమారు.. తులంపై ఎంత పెరిగిందో తెలుసా?

బులియన్ మార్కెట్లో బంగారం ధరలు ఎప్పటికప్పుడు మారుతున్నాయి. ఒక స్వల్పంగా పెరిగితో మరో రోజు అంతకు రెట్టింపుగా పెరుగుతోంది. జూలై 29న ఉదయం 6 గంటల సమయానికి బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. అంటే తులం బంగారం ధర 99 వేల్లోనే ట్రేడయ్యింది. కానీ మధ్యాహ్నం 12 గంటల సమయానికి పరిశీలిస్తే భారీగా ఎగబాకింది. బంగారం కొనుగోలు చేసే మహిళలకు గట్టి షాకిచ్చింది. ఇప్పుడు 24 క్యారెట్ల పది గ్రాముల ధరపై ఏకంగా 660 రూపాయలు పెరిగి 1 లక్షా 480 రూపాయల వద్ద కొనసాగుతోంది. అదే 22 క్యారెట్ల 10 గ్రాములపై 600 రూపాయల మేరకు పెరిగి తులం ధర 92,210 వద్ద కొనసాగుతోంది. ఇక వెండి విషయానికొస్తే నేనుందుకు తగ్గాలే అన్నట్లుగా కిలో వెండిపై వెయ్యి రూపాయల వరకు పెరిగి ప్రస్తుతం




కిలో వెండి ధర 1 లక్షా17 వేల రూపాయల వద్ద నమోదైంది. ఇక చెన్నై, హైదరాబాద్, కోల్‌కతా నగరాల్లో అయితే 1 లక్షా 27 వేల వరకు ఉంది. తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు మరోసారి భారీగా పెరిగాయి. గత కొద్ది రోజులుగా స్వల్పంగా తగ్గిన ఈ పసిడి ధరలు తాజాగా ఊహించని రీతిలో మళ్లీ ఎగబాకాయి. మార్కెట్‌లో ప్రస్తుతం బంగారం కొనాలంటేనే భయపడిపోతున్నారు. సామాన్యులకు సైతం అందని ద్రాక్షలా మారిపోయింది. హైదరాబాద్, విజయవాడ వంటి ప్రధాన నగరాల్లో బంగారం ధరలు లక్ష రూపాయలు దాటేశాయి. పండుగ సీజన్ మొదలవుతున్న నేపథ్యంలో బంగారం ధరలు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని బులియన్ మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా వినాయక చవితి, దసరా, దీపావళి వంటి ప్రధాన పండుగలకు రానున్నాయి. ఈ నేపథ్యంలో ధరలు మరింత భగ్గుమనేలా ఉంటాయని చెబుతున్నారు. ఇప్పటికే బంగారం కొనాలంటేనే భారంగా మారిన మహిళలకు.. మున్ముందు గ్రాము కొనాలన్న కూడా కొనలేని పరిస్థితి ఉండే అవకాశం ఉంది. మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపు వంటి అంశాలు బంగారం ధరలపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. రూపాయి విలువ డాలర్ తో పోలిస్తే తగ్గినప్పుడు, బంగారం దిగుమతి ఖరీదైనదిగా మారుతుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అప్పట్లో విధించిన టారిఫ్ సుంకాలు ఆగస్టు 1 నుంచి మళ్లీ అమల్లోకి రానున్న నేపథ్యంలో పెట్టుబడిదారులు బంగారాన్ని సురక్షిత ఆస్తిగా పరిగణిస్తున్నారు.

# స్పోర్ట్స్

## ఐసీసీ ర్యాంకింగ్స్.. టీ20 నెంబర్ వన్ బ్యాట్స్‌మెన్స్‌గా అభిషేక్ శర్మ..

ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. భారత స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ ట్రావిస్ హెడ్‌ను అధిగమించి టీ20ల్లో నంబర్ వన్ బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. వెస్టిండీస్‌తో జరిగిన టీ20 సిరీస్ ఆడకపోవడంతో హెడ్ ఒక స్థానం దిగజారి రెండోస్థానానికి పడిపోయాడు. అభిషేక్ కెరీర్‌లో ఇదే అత్యుత్తమ ర్యాంక్ కావడం విశేషం. అంతే కాదు. టెస్ట్, వన్డే, టీ20 మూడు ఫార్మాట్లలో (బ్యాటింగ్, బౌలింగ్, ఆల్‌రౌండర్) భారత ఆటగాళ్లు ఆధిపత్యం కొనసాగిస్తున్నారు. అభిషేక్‌తో పాటు శుభ్‌మాన్ గిల్ వన్డేలలో నంబర్ వన్ బ్యాట్స్‌మగా ఉండగా.. జస్ప్రీత్ బుమ్రా టెస్ట్ బౌలర్లలో నంబర్ వన్‌గా కొనసాగుతున్నాడు. అదే సమయంలో టెస్ట్ ఆల్ రౌండర్లలో రవీంద్ర జడేజా నంబర్ వన్, టీ20 ఆల్ రౌండర్లలో హార్దిక్ పాండ్యా నంబర్ వన్‌గా ఉన్నారు. జట్టు ర్యాంకింగ్స్‌లో వన్డేలు, టీ20ల్లో భారత జట్టు నెంబర్ వన్‌గా కొనసాగుతున్నది. అభిషేక్ ప్రస్తుతం 829 రేటింగ్ పాయింట్లతో నెంబర్ వన్ స్థానంలో ఉండగా.. ట్రావిస్ హెడ్ 814 రేటింగ్ పాయింట్లతో రెండోస్థానంలో కొనసాగుతున్నాడు. అభిషేక్ శర్మ ఇప్పటి వరకు టీమిండియా తరపున 17 టీ20 మ్యాచులు ఆడి 33.44 సగటు 193.85 స్ట్రయిక్ రేట్‌తో 535 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, మరో రెండు హాఫ్ సెంచరీలున్నాయి.




బౌలింగ్ చేసి ఆరు వికెట్లు పడగొట్టాడు. విధ్వంసక ఓపెనర్‌గా గుర్తింపు పొందిన అభిషేక్.. టీ20ల్లో కీలక ఆటగాడిగా మారాడు. అదే సమయంలో ఐసీసీ టెస్ట్ ఆల్ రౌండర్లలో రెండవ స్థానంలో ఉన్న బంగ్లాదేశ్‌కు చెందిన మెహదీ హసన్ మీరాజ్ కంటే.. టీమిండియా ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా 117 రేటింగ్ పాయింట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నాడు. ఐసీసీ విడుదల చేసిన ప్రకటనలో ఆల్‌రౌండర్ల జాబితాలో నెంబర్ వన్‌గా ఉన్నాడని తెలిపింది. 422 పాయింట్లతో బంగ్లాదేశ్‌కు చెందిన మెహదీ హసన్ మిరాజ్ కంటే 117 పాయింట్లు ముందంజలో ఉన్నాడు. జడేజా ఐదు స్థానాలు ఎగబాకి బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్‌లో 29వ స్థానానికి, బౌలర్లలో ఒక స్థానం 14వ స్థానానికి చేరుకున్నాడు. టెస్ట్ బ్యాట్స్‌మెన్‌లలో వాషింగ్టన్ సుందర్ ఎనిమిది స్థానాలు ఎగబాకి 65వ స్థానానికి చేరుకున్నాడు. మాంచెస్టర్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన నాల్గవ టెస్ట్‌లో జడేజాతో కలిసి ఐదవ వికెట్‌కు 203 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పిన విషయం తెలిసిందే. సుందర్ ఎనిమిది స్థానాలు ఎగబాకి ఆల్ రౌండర్ల జాబితాలో 13వ స్థానానికి చేరుకున్నాడు. ఈ మ్యాచ్‌లో రెండు వికెట్లు కూడా తీసుకున్నాడు. ఇక టెస్టుల్లో జో రూట్ నెంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా కొనసాగుతుండగా.. న్యూజిలాండ్‌కు చెందిన కేన్ విలియమ్సన్ రెండవ స్థానంలో ఉన్నాడు. ఇంగ్లాండ్‌కు చెందిన హ్యారీ బ్రూక్ మూడో స్థానంలో ఉన్నాడు. ఇంగ్లాండ్‌కు బ్యాటర్ బెన్ డకెట్ ర్యాంకింగ్ 10వ స్థానానికి చేరుకున్నాడు. జాక్ క్రాలీ 43వ స్థానానికి చేరుకున్నాడు. ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ టెస్ట్ ఆల్ రౌండర్ల జాబితాలో మూడు స్థానాలు ఎగబాకి మూడో స్థానానికి చేరుకున్నాడు. డిసెంబర్ 2022 తర్వాత ఇదే అత్యుత్తమ ర్యాంకింగ్. మాంచెస్టర్‌లో ఇంగ్లాండ్ ఆడిన ఏకైక ఇన్నింగ్స్‌లో రూట్ 150 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. స్టోక్స్ ఐదు వికెట్లు తీయడమే కాకుండా 141 పరుగులు చేశాడు. బౌలర్లలో నాలుగు సంవత్సరాల తర్వాత టెస్ట్ జట్టులోకి తిరిగి వచ్చిన జోఫ్రా ఆర్చర్ 38 స్థానాలు ఎగబాకి 63వ స్థానానికి చేరుకున్నాడు. క్రిస్ వోక్స్ ఒక స్థానం ఎగబాకి 23వ స్థానానికి చేరుకున్నాడు.

## సెప్టెంబర్‌లో ఆస్ట్రేలియా పర్యటన.. అండర్ -19 స్క్వాడ్‌లో వైభవ్..!




ఇంగ్లండ్ గడ్డపై దుమ్మురేపిన భారత అండర్ -19 జట్టు త్వరలోనే ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. సెప్టెంబర్‌లో మూడు వన్డే మ్యాచ్‌లు, రెండు మల్టీ డే మ్యాచ్‌ల కోసం కుర్రాళ్లతో కూడిన టీమిండియా కంగారూ గడ్డపై అడుగుపెట్టనుంది. ఈ టూర్‌కు నెల రోజుల సమయం మాత్రమే ఉన్నందున బుధవారం సెలెక్టర్లు స్క్వాడ్‌ను ప్రకటించారు. ఆయుష్ మాత్రే కెప్టెన్‌గా, విహాన్ మల్హోత్రా వైస్ కెప్టెన్‌గా ఎంపికవ్వగా.. ఇంగ్లండ్ గడ్డపై మెరుపు సెంచరీతో చెలరేగిన వైభవ్ సూర్యవంశీ స్క్వాడ్‌లో చోటు దక్కించుకున్నాడు. అభిజ్ఞాన్, హర్వాన్ష్ వికెట్ కీపర్లుగా స్థానం సంపాదించారు. మరో ఐదుగురిని స్టాండ్ బైగా ఎంపిక చేశారు సెలెక్టర్లు.

**భారత అండర్ -19 స్క్వాడ్ :** ఆయుష్ మాత్రే(కెప్టెన్), విహాన్ మల్హోత్రా(వైస్ కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, వేదాంత్ త్రివేది, రాహుల్ కుమార్, అభిజ్ఞాన్ కుందు(వికెట్ కీపర్), హర్వాన్ష్ సింగ్(వికెట్ కీపర్), ఆర్ ఎస్ అంబ్రిష్, కనిష్క్ చౌహాన్, నమన్ పుష్పక్, హెనిల్ పటేల్, డీ దీపేశ్, కిషన్ కుమార్, అన్మోల్‌జిత్ సింగ్, ఖిలాన్ పటేల్, ఉద్ధవ్ మోహన్, అమన్ చౌహాన్.


**స్టాండ్ బై ప్లేయర్స్ :** యుధజిత్ గుహ, లక్ష్మణ్, బీ.కే. కిశోర్, అలంక్రిత్ రపోలే, అర్ణవ్ బుగ్గా.

## అర్షదీప్ అరంగేట్రం పక్కా.. పిచ్ చూశాకే బుమ్రాపై నిర్ణయం..!

అండర్సన్ - టెండూల్కర్ ట్రోఫీలో ఆఖరి టెస్టుకు కౌంట్‌డౌన్ మొదలైంది. సిరీస్ సమం చేయాలంటే గెలవడం తప్ప మరో దారి లేని పరిస్థితుల్లో భారత జట్టు ఓవల్ ఫైట్‌కు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఇంగ్లండ్ తుది జట్టును ప్రకటించడంతో.. టీమిండియా ఎవరెవరితో ఆడనుంది? అనేది ఉత్కంఠ రేపుతోంది. ఈ నేపథ్యంలో మ్యాచ్‌కు ముందు మీడియాతో మాట్లాడిన శుభ్‌మన్ గిల్ జట్టు కూర్పుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. పేసర్లకు అనుకూలించే పిచ్ సిద్ధం చేసిన ఇంగ్లండ్‌కు కౌంటర్‌గా తమ లైనప్ ఉంటుందని తెలిపాడు. ఓవల్ టెస్టుకోసం ఇంగ్లండ్ నాలుగు మార్పులు చేయగా.. కనీసం రెండు మూడు మార్పులతో భారత జట్టు ఆడనుందనే వార్తలు వినిపిస్తున్నాయి. గాయం నుంచి కోలుకున్న లెఫ్ట్ ఆర్మ్ పేసర్ అర్షదీప్ సింగ్ అరంగేట్రం, బుమ్రాను



ఆడిస్తారా? అనేది అంతుచిక్కడం లేదు. అయితే.. సారథి గిల్ దాదాపు ఈ ఇద్దరిని ఆడించనున్నట్టు చెప్పాడు. ‘అర్షదీప్ సింగ్‌ను సిద్ధంగా ఉండాలని చెప్పాం. అతడు అరంగేట్రం చేయడం దాదాపు ఖాయమే. అయితే.. తుది జట్టులో ఎవరిని తీసుకోవాలి అనేది పిచ్‌ను చూశాకే నిర్ణయిస్తాం. ఇంగ్లండ్ ఎంపిక చేసిన పదకొండు మందిలో ప్రధాన స్పిన్నర్ లేదు. జో రూట్, జాకబ్ బెథెల్ పార్ట్ టైమ్ స్పిన్నర్లు మాత్రమే. జడేజా, సుందర్ రూపంలో మాకు నిఖార్సైన స్పిన్ ఆల్‌రౌండర్లు ఉన్నారు. వీళ్లిద్దరూ బ్యాటుతో, బంతితో రాణించగలరు’ అని గిల్ వెల్లడించాడు. బుమ్రాను ఆడిస్తారా? అనే ప్రశ్నకు మాత్రం భారత కెప్టెన్ స్పష్టత ఇవ్వలేదు. ‘బుమ్రా మా ప్రధాన పేసర్. ఓవల్ వికెట్ మీద పచ్చిక ఎక్కువ ఉంది. చూస్తుంటే పేసర్లకు అనుకూలించేలా రూపొందించారని అనిపిస్తోంది. అందుకే.. గురువారం పిచ్‌ను పరీక్షించాకే తుది జట్టును ప్రకటిస్తాం అని గిల్ వివరించాడు. అంతేకాదు ఎనిమిదో స్థానంలో సుందర్ చక్కగా సరిపోయాడని.. ఆపద్బాంధవుడిలా అతడు అవతరించిన తీరు జట్టుకు ఎంతో లాభిస్తోంద’ని కెప్టెన్ తెలిపాడు. పాదం గాయంతో ఐదో టెస్టుకు దూరమైన పంత్ బదులు జగదీశన్‌ను తీసుకునే అవకాశం కూడా లేకపోలేదు.




# రాజాసాబ్ నుంచి సంజూ బాబా వచ్చేశాడు..

## భయపెట్టిస్తోన్న ప్రభాస్ తాత

గ్లోబల్ స్టార్ ప్రభాస్ టాలీవుడ్ దర్శకుడు మారుతి డైరెక్షన్‌లో నటిస్తోన్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ రాజాసాబ్ . హార్రర్ కామెడీ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో మలబారు భామ మాళవిక మోహనన్ , ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ చిత్రం పలుమార్లు వాయిదా పడుతూ వస్తోంది. ఫైనల్‌గా ఈ చిత్రాన్ని డిసెంబర్ 5న విడుదల చేస్తున్నారు. కాగా ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ బాలీవుడ్ స్టార్ యాక్టర్ సంజయ్ దత్ లుక్ ఒకటి విడుదల చేశారు.ఈ చిత్రంలో సంజయ్ దత్ ప్రభాస్ తాత పాత్రలో నటిస్తున్నాడు. మున్నాభాయ్ బర్త్ డే సందర్భంగా మేకర్స్ రాజాసాబ్ నుంచి కొత్త పోస్టర్ విడుదల చేశారు. రాజాసాబ్‌లో సంజయ్ దత్ సంజూబాబా పాత్రలో కనిపించబోతున్నాడని తెలియజేస్తూ రిలీజ్ చేసిన పోస్టర్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. భారీగా పెరిగిన తలవెంట్రుకలు, గడ్డంతో సంజూ బాబా పాత్ర సినిమాకే హైలెట్‌గా నిలువబోతున్నట్టు తాజా స్టిల్ చెప్పకనే చెబుతోంది.మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన రాజాసాబ్ గ్లింప్స్‌లో ప్రభాస్ సూపర్ స్టైలిష్‌గా చేతిలో పూలబొకే పట్టుకొని అద్దంలో తనను తాను చూసుకుంటూ.. పూలు చల్లుతూ నయా లుక్‌లో కనిపిస్తూ అభిమానులకు విజువల్ ట్రీట్ ఇవ్వడం పక్కా అని క్లారిటీ ఇచ్చేస్తున్నాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీ మోషన్ పోస్టర్ రికార్డ్ బ్రేకింగ్ వ్యూస్‌తో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచిన విషయం తెలిసిందే.


# బ్యూటిఫుల్ లుక్‌లో ప్రియాంక జవాల్కర్



# మతిపోగొడుతున్న ఫరియా అబ్దుల్లా

హైదరాబాదీ అమ్మాయి ఫరియా అబ్దుల్లా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. 2021లో తెలుగులో వచ్చిన జాతిరత్నాలు సినిమా ద్వారా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది ఈ పొడుగుకాళ్ల సుందరి. సినిమాల్లోకి రాకముందు మోడలింగ్, థియేటర్ ఆర్టిస్ట్‌గా, యూట్యూబర్‌గా పలు వీడియోలు చేసింది.అలాగే ఓ వెబ్ సిరీస్ లోనూ నటించింది. అఖిల్ హీరోగా నటించిన మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ సినిమాలో చిన్న పాత్ర చేసింది. అలాగే నాగార్జున, నాగ చైతన్య బంగార్రాజు సినిమాలో స్పెషల్ సాంగ్ చేసింది. ఈ సాంగ్ లో తన డాన్స్ తో ఆకట్టుకుంది ఈ బ్యూటీ.. తర్వాత వరుసగా సినిమాలు చేసింది కానీ హిట్స్ అందుకోలేకపోయింది.లైక్ షేర్ అండ్ సబ్‌స్క్రైబ్. రవితేజ రావణాసుర, రీసెంట్ గా అల్లరి నరేష్ హీరోగా నటించిన ఆ ఒక్కటీ అడక్కు సినిమాలు చేసింది. కానీ ఈ సినిమాలు ఫరియా అబ్దుల్లా సక్సెస్ తెచ్చిపెట్టలేదు. ఇక ఇప్పుడు మత్తు వదలరా 2 సినిమాలో నటిస్తుంది. ఈ సినిమాలో ఫరియా అబ్దుల్లా గ్లామరస్ గా కనిపించనుంది.రీసెంట్ గా ప్రభాస్ నటించిన కల్కి సినిమాలో ఓ సాంగ్ లో ఇలా కనిపించి అలా మాయం అయ్యింది ఈ చిన్నది. అలాగే ఓ డాన్స్ షోలో జడ్జ్ గాను చేసింది. ప్రస్తుతం ఈ బ్యూటీ సినిమాల స్పీడ్ తగ్గించింది. కొత్త సినిమాలు అనౌన్స్ చేయడం లేదు ఈ భామ. ఇక సోషల్ మీడియాలో ఈ బ్యూటీ ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ ఆకట్టుకుంటుంది. ఈ మధ్యకాలంలో తన అందాలతో ఆకట్టుకుంటోంది ఈ బ్యూటీ. హాట్ హాట్ ఫొటోలతో సోషల్ మీడియాలో హీట్ పుట్టిస్తోంది ఈ అమ్మడు. తాజాగా ఉల్లిపొరలాంటి చీరలో వయ్యారాలు ఒలకబోసింది ఈ ముద్దుగుమ్మ. ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి.





# పింక్ కలర్ లెహంగాలో ర్యాంప్ వాక్

బాలీవుడ్ యంగ్ బ్యూటీ, అలనాటి అందాల తార శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీ కపూర్ ఓ ఫ్యాషన్ ఈవెంట్‌లో తళుక్కున మెరిశారు. న్యూఢిల్లీలోని తాజ్ ప్యాలెస్ లో జరుగుతున్న హ్యుందాయ్ ఇండియా కౌచర్ వీక్ 2025 లో సందడి చేశారు. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ జయంతి రెడ్డి రూపొందించిన పింక్ కలర్ లెహంగాలో ర్యాంప్ వాక్ చేస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను జాన్వీ ఇన్‌స్టా వేదికగా షేర్ చేశారు. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి.ఇక సినిమాల విషయానికొస్తే ఎన్టీఆర్ సినిమా దేవరతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన జాన్వీ కపూర్.. ప్రస్తుతం రామ్ చరణ్‌తో కలిసి పెద్ది చిత్రంలో నటిస్తుంది. ఈ సినిమాకు బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్నారు. దీంతో పాటు హోమ్‌బౌండ్, సన్నీ సంస్కారి కి తులసి కుమారి, పరమ్ సుందరి లాంటి బాలీవుడ్ సినిమాల్లో కనిపించనుంది.

# హైప్ పెంచేస్తున్న లావణ్య త్రిపాఠి సతీలీలావతి టీజర్ లుక్




2022లో నటించిన హ్యాపీ బర్త్ డే సినిమా తర్వాత లావణ్య త్రిపాఠి నుంచి వస్తోన్న చిత్రం సతీలీలావతి. ఈ చిత్రానికి తాతినేని సత్య దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే చాలా రోజుల క్రితం లాంచ్ చేసిన టైటిల్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది.తాజాగా ఈ మూవీ టీజర్ అప్‌డేట్ అందించారు మేకర్స్. సతీలీలావతి టీజర్‌ను ఇవాళ ఉదయం 10:30 గంటలకు లాంచ్ చేస్తున్నట్టు ప్రకటించారు. లవ్, డ్రామా ఎలిమెంట్స్‌తో సాగే ఫన్నీ రైడ్‌కు సిద్ధంగా ఉండండి.. అంటూ రిలీజ్ చేసిన టీజర్ అప్‌డేట్ పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది.కొంతకాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న లావణ్య త్రిపాఠి సతీలీలావతిగా గ్రాండ్ కమ్‌బ్యాక్ ఇవ్వాలని గట్టిగానే ఫిక్సయినట్టు ఇప్పటివరకు విడుదల చేసిన రషెస్ హింట్ ఇచ్చేస్తున్నాయి. ఈ చిత్రాన్ని దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ బ్యానర్లపై నాగమోహన్‌బాబు ఎం, రాజేష్.టి నిర్మిస్తుండగా.. మిక్కీ జె.మేయర్ సంగీతం అందిస్తున్నాడు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**